

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

12 పేజీలు, మంగళవారం | నవంబర్ 07, 2023 | www.navatelangana.com

'లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి న్యాయం చేయాలి'

- ఓయూ ఇఫ్లూలో విద్యార్థుల ఆందోళన
- మద్దతు తెలిపిన విద్యార్థి సంఘాల నాయకులు, పలువురు అరెస్ట్

వార్త మెయిన్ పేజీలో...



ఉప్పల్‌ను అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి
- ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి నివాసంలో సమావేశం

4 లో...

కొనసాగుతున్న నామినేషన్లు..

హైదరాబాద్ జిల్లాలో మూడో రోజు 27 నామినేషన్లు
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 7 నామినేషన్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసన సభకు జరిగే ఎన్నికలకు గాను హైదరాబాద్ జిల్లాలో మూడో రోజు సోమవారం 25 మంది అభ్యర్థులు 27 నామినేషన్లు దాఖలు చేశారు. దాంతో మొత్తం ఇప్పటి వరకు 47 నామినేషన్లు 42 మంది దాఖలు చేశారని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో రెండు నామినేషన్లు దాఖలు కాగా అందులో ఇండిపెండెంట్ అభ్యర్థి రెడ్డి మల్ల పార్వతి, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా ముత్యాల రాజేష్ నామినేషన్లు దాఖలు చేశారు. మలక్ పేట్ నియోజకవర్గం లో ఐదు నామినేషన్లు దాఖలు కాగా అందులో ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ అభ్యర్థి అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, ఇండిపెండెంట్ అభ్య ర్థులు ఎల్.అశోక్ నాథ్, భార్గవి కజాయం, పోల్కం శ్రీనివాస్, మహ్మద్ అక్రం అలీ ఖాన్ లు నామినేషన్లు దాఖలు చేశారు. అంబర్ పేట్ నియోజ కవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి పొన్నపాటి చిన్న లింగన్న నామి నేషన్ దాఖలు చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో రెండు నామినేషన్లు కాగా యుగ తులసి పార్టీ అభ్యర్థి డి.నాగరాజు, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్ సత్యానందన్ డేవిడ్ నామినేషన్లు దాఖలు చేశారు. సనత్ నగర్ నియోజ కవర్గంలోతెలంగాణ రాజ్య సమితి పార్టీ అభ్యర్థి సర్రరాపు శ్రీశైలం నామినేషన్ దాఖలు చేశారు. నాంపల్లి నియోజకవర్గంలో ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ అభ్యర్థి మహ్మద్ మాజీద్ హుస్సేన్ నామినేషన్ దాఖలు చేశారు. కార్వాన్ నియోజకవర్గంలో ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ అభ్యర్థి కౌసర్ మోయినుద్దీన్ నామినేషన్ దాఖలు చేశారు. ఔ

గోషామహల్ నియోజకవర్గంలో మూడు నామినేషన్లు దాఖలు కాగా అందులో ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థి బి.శ్రీనివాస్, ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ అభ్యర్థి మహ్మద్ అబ్దుల్ అజీమ్, బి.ఎస్.పి అభ్యర్థి కళ్యాణి నందేష్ కుమార్ నామినేషన్లు దాఖలు చేశారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఐ.ఎన్.సి పార్టీ అభ్యర్థి బి.నగేష్, బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి ముప్పిడి సీతారాం రెడ్డి లు నామినేషన్లు దాఖలు చేశారు. యాకత్ పుర నియోజకవర్గంలో మూడు నామినేషన్లు దాఖలు కాగా ఏ.ఐ.ఎం.ఐ.ఎం పార్టీ అభ్యర్థి జాఫర్ హుస్సేన్ రెండు సెట్లు, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి ఎన్.అనిల్ కుమార్ ఒక సెట్ నామినేషన్లు దాఖలు చేశారు. బహదూర్ పుర నియోజకవర్గంలో మూడు నామినేషన్లు దాఖలు కాగా అందులో జై మహా భారత్ పార్టీ అభ్యర్థి షేక్ షహీన్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేష్ కుమార్ పులిపాటి, బి.జె.పి అభ్యర్థి వై.నరేష్ లు నామినేషన్లు దాఖలు చేశారు.

మిగతా 11 లో




కొంపల్లిలో అగ్ని ప్రమాదం

- గ్యాస్ లీక్ కావడంతో ఎగిసిపడ్డ మంటలు
- ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

మేడ్చల్ జిల్లా కొంపల్లి, సుచిత్ర ప్రధాన రోడ్డుపై సోమవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్యాస్ లీక్ కావడంతో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ప్రధాన రోడ్డుపై మంటలు రావడంతో ప్రజలు భయంతో పరుగులు తీశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భాగ్యనగర్ గ్యాస్ కంపెనీ పైప్ లీక్ కావడంతో మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను మళ్ళించారు. సంబంధిత గ్యాస్ ఏజెన్సీ సిబ్బందికి సమాచారం అందించారు. దాంతో భాగ్యనగర్ గ్యాస్ కంపెనీ సిబ్బంది మంటలను ఆర్పేశారు. భాగ్యనగర్ గ్యాస్ నిర్లక్ష్యంతో ఇద్దరి నిండు ప్రాణాలు విషయంగా మారాయి. వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు.ప్రజలు ఎక్కువగా ఉన్న చోట గ్యాస్ లీక్ జరిగితే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉండేదని స్థానికులు అన్నారు. ఎక్కడా గ్యాస్ లీక్ జరగకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు ఎన్టీఆర్ గార్డెన్స్, లుంబినిపార్క్‌ల మూసివేత





నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ ఎల్.బి.స్టేడియంలో ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచార సభ నేపథ్యంలో ఆ మార్గంలో ఉన్న ఎన్టీఆర్ గార్డెన్, లుంబిని పార్కులను మంగళవారం (నేడు) మూసివేయనున్నట్టు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) తెలిపింది.

ప్రధాని నరేంద్ర మోడీ రాజ్ భవన్ నుంచి ఎల్.బీ.స్టేడియంకు చేరుకునే రోడ్డు మార్గంలో ఎంతో రద్దీగా ఉండే ఎన్టీఆర్ గార్డెన్, లుంబిని పార్కులను భద్రత ఏర్పాట్లలో భాగంగా మూసివేయాలని పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు హెచ్ఎండిఏ ఈ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ జంట నగరాల ప్రజలు, ఎన్టీఆర్ గార్డెన్, లుంబిని పార్కులను సందర్శించుకోవాలని ముందస్తుగా భావించిన వారు ఈ నిర్ణయాన్ని పరిగణలోకి తీసుకోవాలని హెచ్ఎండిఏ విజ్ఞప్తి చేసింది.

ధర్మానాయక్ మరణం గిరిజన ఉద్యమానికి తీరని లోటు



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్.

12 లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | నవంబర్ 07, 2023 | www.navatelangana.com

అంబర్‌పేటలో హస్తం జోరు

నవతెలంగాణ-అంబర్‌పేట:

అంబర్‌పేట నియోజకవర్గంలో గోల్నాక డివిజన్, శ్యామ్ బాబ, వీరన్న గుట్ట, బొందల బస్తీ, నింబోలో అడ్డా, చప్పల్ బజార్, కంటి గూడ వై జంక్షన్‌లలో అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డా. సి రోహిన్ రెడ్డి పాదయాత్రలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అందరికీ వివరిస్తూ గడప గడప పాదయాత్రలో పాల్గొని హస్తం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దలు నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.



బీసీ డిమాండ్లకు మద్దతివ్వని పార్టీలను ఓడిస్తాం

- **బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య**

నవతెలంగాణ-అంబర్‌పేట:

ప్రధాని హైదరాబాద్ పర్యటనలో బీసీ బిల్లుపై కులగణనపై బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖపై ప్రకటన చేయాలని, మా డిమాండ్లకు మద్దతు ఇవ్వని పార్టీలను ఓడిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా కాచిగూడలో జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్. కృష్ణయ్య బీసీ డిమాండ్ల లక్ష్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికలు సాగుతాయన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వ శాఖలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ



ఖాళీలను, 1467 ఐఏఎస్, 964 ఐపీఎస్ ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రైవేట్ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం దేశానికి స్వాతంత్రం లభించి76 సంవత్సరాలు గడిచిన రాజకీయరంగంలో బీసీల వాటా 15% దాట లేదు ఉద్యోగుల వాటా 9% మించలేదు 75 కోట్ల బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం కులగణన జరగకపోవడం బీసీల అణిచివేతకు నిలువెత్తు నిదర్శనం మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలం వెంకటేష్, నందగోపాల్, శివమ్మ, బ్రహ్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్, సీటుబెల్ట్ ధరించడం తప్పనిసరి

- **ఏసీపీ జి.శంకర్ రాజు**

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటుబెల్ట్ పెట్టుకోవాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏసీపీ జీ.శంకర్ రాజు అన్నారు. సోమవారం అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరోరా పీజీ కాలేజీలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన పాల్గొని విద్యార్థులతో మాట్లాడుతూ... వాహన ప్రయాణాలో నిర్లక్ష్యం ప్రాణాత్మకంగా మారుతుందన్నారు. ఇటీవల విడుదల చేసిన 2022 రహదారి గణాంకాలు తెలుపుతున్నాయన్నారు. హెల్మెట్, సీటుబెల్ట్ పెట్టుకొని కారణంగా రెండు తెలుగు రాష్ట్రాలలో 2022 సంవత్సరములో 7,535 మంది ప్రాణాలు కోల్పోగా 17,439 మంది గాయపడ్డారన్నారు. రోజుకు సగటున 21 మంది మృత్యువాత పడగా 48 మంది గాయపడ్డారన్నారు. హెల్మెట్ ధరించని కారణంగా దేశావ్యాప్తంగా 50,029 మంది మృత్యువాత పడగా అందులో ఆంధ్రప్రదేశ్‌లో 6.08% మంది, తెలంగాణలో 5.92% మంది ఉన్నారని



తెలిపారు. సీటుబెల్ట్ ధరించని కారణంగా దేశ వ్యాప్తంగా 16,715 మంది కన్ను మూసారని . అందులో ఆంధ్రప్రదేశ్‌లో 5.35% మంది, తెలంగాణలో 3.79% మంది ఉన్నారని చెప్పారు. దేశావ్యాప్తంగా హెల్మెటు దరించక మరణించిన 50,029 మందిలో 36,692 (71.3%) మంది డ్రైవర్స్, 14,337 (28.7%) మంది ప్రయాణికులు ఉన్నారని తెలిపారు. సీటుబెల్ట్ లేని కారణంగా మరణించిన 16,715 మంది లో 8,384 (50.2%) మంది డ్రైవర్స్, 8331 (49.8 %) మంది ప్రయాణికులున్నారన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.. ఈ కార్యక్రమం లో అబిడ్స్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐ సుమన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ చంద్రప్రతిక్, 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గద్దె దించడమే ధ్యేయం

నవతెలంగాణ-అంబర్‌పేట:

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల డిక్లరేషన్ లో మైనారిటీ సంక్షేమాన్ని పొందుపరిచామని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి బర్కత్ పుర నవాబ్ మహబూబ్ ఆలం ఖాన్‌తో పాటు పలు మైనారిటీ నేతలను కలిసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని ఆరోపిం చారు. మైనారిటీలపై దాడులు పెరిగిపోతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దె దించడమే ధ్యేయంగా ముందుకు సాగుతు న్నామన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను తాము అధికారం లోకి వచ్చిన వెంటనే అమలు



చేస్తామన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని మైనారిటీలు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి. రోహిణి రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమూద్ అలీ, టాన్లీ అన్వర్, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి.రోహిణీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- **ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

నవతెలంగాణ-అంబర్‌పేట:

పేద ప్రజల కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. కాచిగూడ మున్నూరుకాపు సంఘంలో సోమవారం స్మృత్య వికాసం-నాయకత్వ లక్షణాలు అనే అంశంపై అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హజరై మాట్లాడుతూ రెండవసారి అంబర్‌పేటలో అత్యధిక మెజారిటీతో గులాబీ జెండా ఎగురవేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని బస్తీ, కాలనీలు తిరుగుతూ ప్రభుత్వం.. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటి సైనికుల్లాగా చేరవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వ్యక్తిత్వ వికాస నిపుణుడు గంప నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్యకర్తలు ఓటర్ల వద్దకు లక్ష్యంతో వెళ్లినప్పుడే ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ విజయం సాధిస్తారని సూచించారు. ప్రతి కార్యకర్త కనీసం వంద మంది ఓటర్లను కలిసి ప్రభుత్వ పథకాలను వివరించాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట ఎన్నికల ఇంచార్జీ గంద్ర మోహన్ రావు, కాలేరు మణికంఠ, కార్పొరేటర్లు విజయ్ కుమార్ గౌడ్, పద్మా వెంకట్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు వెంకట్ రెడ్డి, దిడ్డి రాంబాబు, పూలిజాల గెల్వయ్య, రంగారెడ్డి, పాక చందర్, రవీందర్ రావు, మధుసూదన్ రెడ్డి, అబ్దుల్ మాలిక్, నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు ఎర్ర బీష్మాదేవ్, సిద్ధార్థ ముదిరాజ్, మేడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

- **బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ అంబర్ పేట డివిజన్ మహిళా మోర్చా నాయకురాలు జ్యోతి**

నవ తెలంగాణ-అంబర్‌పేట:

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ జ్యోతిని బీఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతోగానో ఉపయోగపడుతున్నాయని, అంబర్‌పేట గత 20 ఏళ్లుగా జరగని అభివృద్ధి కార్యక్రమాలను ఈ ఐదు సంవత్సరాలలో చేయడం జరిగిందని, మున్ముందు మరింత అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి తనని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ



సీనియర్ నాయకులు ఆమనూరి సతీష్, మల్లేష్ యాదవ్, పడకంటి బ్రహ్మచారి, మోహన్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజు మూడు నామినేషన్లు..



- **ఎన్నికల రిటర్నింగ్ అధికారి విక్టర్**

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గోషామహల్ నియోజకవర్గం నుండి వివిధ పార్టీలకు చెందిన ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి విక్టర్ తెలిపారు. సోమవారం అబిడ్స్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ప్రజా ఏక్త పార్టీ నుంచి బోనాల శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ నుంచి మహమ్మద్ అబ్దుల్ అజీమ్, బహుజన్ సమాజ్ పార్టీ కళ్యాణి నందీష్ కుమార్‌లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | నవంబర్ 07 2023 | www.navatelangana.com

కార్వాన్ ఎంఐఎం అభ్యర్థిగా కౌసర్ నామినేషన్



నవతెలంగాణ-మెహిదీపట్నం

కార్వాన్ ఎంఐఎం అభ్యర్థిగా కౌసర్ మహియుద్దీన్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో ర్యాలీగా బయలుదేరి ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయానికి చేరుకొని రిటర్నింగ్ అధికారి కొమురయ్యకు తన నామినేషన్ పత్రాలు సమ ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ తనకు ఓటు వేసి గెలిపిం చాలని అభ్యర్థించారు. తనకు కార్వాన్ ఎమ్మెల్యేగా ఎంఐఎం తరపున మూడోసారి పోటీ చేసే అవకాశం ఇచ్చినందుకు పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను కలిసిన చర్చి ప్రతినిధులు

నవతెలంగాణ-కంటోన్మెంట్

సమస్యలు పరిష్కరించాలని అంజయ్యా నగర్ క్రీస్తు మంత్రిత్వశాఖ చర్చి ప్రతినిధులు బోయినపల్లి కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం కూకటపల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిశారు. ఈ సందర్భంగా మక్కాలో సత్య నారాయణ ఎమ్మెల్యే కృష్ణారావును ఘనంగా సన్మానించి అంజయ్య నగర్ చర్చ్‌కు సంబంధించినకు పలు సమస్యల కుపై వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకి అందజే శారు.



కార్యక్రమంలో క్రైస్తవ సంఘ ప్రతి నిధులు, పీటర్ (పేస్టలు) అనమని అమీర్ నరసింహ షామర్ గోవింద్ రాజ్ సెల్వరాజ్ వెంకట్రావు కొండల్ సూరిబాబుదాస్ పాల్గొన్నారు.

ఎంబీఏ గోల్డెన్ జూబ్లీ ఇయర్ లోగో విడుదల



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎంబిఏ విభాగం గోల్డెన్ జూబ్లీ ఇయర్ సందర్భంగా గోల్డెన్ జూబ్లీ లోగోను సోమవారం ఓయూలో యూజీసీ చైర్మెన్ ప్రొ.జగదీష్‌కుమార్, ఓయూ వీసీ ప్రొ.రవీందర్, విభాగం హెడ్ ప్రొ.డి.శ్రీరాములు లోగోను విడుదల చేశారు. ఈ కార్య క్రమంలో వారు మా ట్లాడుతూ ఎంబీఏ లాంటి ప్రతిష్టాత్మకంగా అయిన విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘ నంగా జరుపుకోవాలన్నారు. వారికి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటయ్య, మల్లేశ్, సుధాకర్ రెడ్డి,గంగాధర్, జహం గీర్, సంపత్ కుమార్, సుధ, సమున్నత,విద్యా సాగర్‌రావు పాల్గొన్నారు. రానున్న సంవత్సర కాలం గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు హెడ్ ప్రొ.డి.శ్రీరాములు చెప్పారు.

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అమీర్‌పేట డివిజన్‌లోని బాపూనగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు రాణి బాయిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. రానిబాయి కుమారుడు దీపక్ (36) రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి సోమవారం వారి నివాసానికి వెళ్ళి పార్థీవదేహం వద్ద నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు హనమంతరావు, నాయకులు అశోక్ యాదవ్, హరి సింగ్ తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓయూ విద్యార్థి నరసింహ

నవతెలంగాణ-ఓయూ

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఏపూరు గ్రామానికి చెందిన వలిగొండ నరసింహ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కల్పించిన కాం గ్రెస్ పార్టీ ద్వారానే నిరుద్యోగ, కార్మిక, కర్షక సమా జంలో గుణా త్మక మార్పు సాధ్యమని భావిస్తూ ప్రతి ఒక్క తెలంగాణ పౌరుని భవి ష్యత్‌కు కాంగ్రెస్ పార్టీ భరోసా కల్పిస్తుందని పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంపై విశ్వా సంతో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఏపూరు గ్రామ పర్యటన సందర్భంగా వేముల వీరేశం వలిగొండ నరసింహని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తన నివాసంలో కండువా కప్పి వలిగొండ నరసింహ కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వలిగొండ నరసింహ కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొని రావడానికి బాధ్యతగా తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు.



అడుగడుగునా ప్రజలు నీరాజనాలు

- పేదలు గొప్పగా ఉండాలనేది మా లక్ష్యం : తలసాని శ్రీనివాస్‌యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

పేదలు గొప్పగా ఉండాలనేది తమ లక్ష్య మని సనత్‌నగర్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్మారావునగర్, నాగదేవతటెంపుల్, ఈశ్వరమ్మ బస్తీ, హమాలీబస్తీ, చిదానందం కాలనీ తదితర ప్రాంతాలలో పాదయాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్ద మంత్రిని శాలువాలు, పూలమాలలు వేసి, మంగళ హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. ఈ ప్రచారంలో అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఈశ్వరమ్మ బస్తీ, పద్మారావు నగర్ ఏరియా బస్తీల్లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించామని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే మళ్ళీ వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే కనుక మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు. నిరుపేదలు అత్యధికంగా నివసించే హమాలీ బస్తీలో అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఎన్నికలు పూర్తయిన తర్వాత చేపట్టి తీరుతామని స్పష్టం చేశారు. బస్తీ వాసుల సౌకర్యార్థం మీకు అందుబాటులో బస్తీ దవాఖానాను ఏర్పాటు చేశామని, అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేస్తారని, మందులు కూడా ఉచితంగా ఇస్తారని, సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. 30 వ తేదీన జరిగే ఎన్నికలలో కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తామంతా మీ వెంటే అంటూ బస్తీవాసులు మంత్రి ఎదుట ముక్త కంఠంతో ప్రకటించారు. మంత్రి వెంట ప్రచారంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి గుర్రం పవన్ కుమార్‌గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఏసూరి మహేష్, పాష, యాదగిరి యాదవ్, సుధాకర్ రెడ్డి, ఉన్నారు.

గులాబీ పూలతో మంత్రికి స్వాగతం

పద్మారావునగర్‌లో సనత్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు స్థానిక సాయి విజ్ఞాన భారతి కాలేజి విద్యార్థులు గులాబి పూలను అందజేసి ఘన స్వాగతం పలికారు. కళాశాల కరస్పాండెంట్ సాయి మంత్రిని శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేశారు.కారు గుర్తుపై ఓటేయాలని ఇంటికి వెళ్ళిన తర్వాత మీ తల్లిదండ్రులకు చెప్పాలని విద్యార్థులకు చెప్పారు.

అపార్టుమెంట్ వాసులతో సమావేశం

తాను ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే నాయకుడిని కాదని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పద్మారావునగర్‌లోని లక్ష్మిఅపార్టుమెంట్, సప్తగిరి అపార్టుమెంట్, వాసులతో వేరువేరుగా సమావేశమయ్యారు. ముందుగా అపార్టుమెంట్, వాసులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార్టుమెంట్, వాసులు ఎప్పుడు తన వద్దకు వచ్చి ఏ సమస్య చెప్పినా పరిష్కరిస్తూ వచ్చానని తెలిపారు. రోడ్లు, డ్రయినేజీ, వాటర్, విద్యుత్ వంటి అనేక సమస్యలు పరిష్కరిస్తూ వచ్చామన్నారు. మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుపై ఓటేసి మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో లక్ష్మి అపార్టుమెంట్, అధ్యక్షులు వామాక్షి దేవి, రామారావు, పుష్యంత్‌రెడ్డి, వజీర్ మోహన్, సంజయ్, సప్తగిరి అపార్ట్మెంట్ వద్ద సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ శ్రీధర్, వివేక్, అశ్విన్ కుమార్, వినయ్, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు తథ్యం : డాక్టర్ కోట నీలిమ

- బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-బేగంపేట్

సనత్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. ఆదివారం బీఫామ్ తీసుకున్న అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత రెడ్డిని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు సలీం ఖాన్ తోపాటుగా పలువురు నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ సనత్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను గెలిపించి రేవంత్‌రెడ్డికి బహుమతిగా అందిస్తామని, ఇప్పటికే వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. అవినీతి పరమైన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని తెలిపారు.



కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం అందిస్తే.. మనముందుకు మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బీఆర్ఎస్, కేసీఆర్‌కి ఓటు వేసి హ్యాట్రిక్ విజయం అందిస్తే రాబోయే రోజుల్లో మరిన్ని అభి వృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేస్తారని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం షేక్‌పేట్ డివిజన్‌లో టోలిచౌకి మైనారిటీ కాలనీ సంఘాల వారితో మోహిద్ భాయ్ అధ్వర్యంలో గ్రూప్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి



గోపీనాథ్, హెూం మంత్రి మహమూద్ అలీ కుమారుడు అజామ్ ఆధ్వర్యంలో గ్రూప్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ కాలనీ సభ్యులు గ్రూప్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గోపీనాథ్ మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణాకు చేసిన అభివృద్ధి, ముఖ్యంగా మైనారిటీ ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గుర్తు చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ కాలనీ వాసులు బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దుర్గం ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి షకీల్ అహ్మద్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ సజ్జాద్,అక్బర్, అఖీల్, తారిక్, బిలాల్ వివాదం తదితరులు పాల్గొనారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | నవంబర్ 07 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది

● మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్

నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌ను గద్దెదించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మాజీ మంత్రి అంబర్‌పేట అభ్యర్థి సి.కృష్ణ యాదవ్ అన్నారు. సోమవారం కాచిగూడ డివిజన్ పరిధిలోని ఇంటింటి పాదయాత్ర నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి నియోజకవర్గంలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం నిర్లక్ష్యంతో రోడ్లు తవ్వి వదిలేశారని ఏ



డివిజన్‌కి వెళ్లిన డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు గందరగోళంగా ఉన్నాయన్నారు. గతంలో నేను చేసిన అభివృద్ధి కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప మరొకటి లేదని రాష్ట్రంలో కేంద్రంలో డబల్ ఇంజన్ సర్కార్ రావాలని వచ్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, కాచిగూడ కార్పొరేటర్ కన్న రమేష్ యాదవ్, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, నియోజకవర్గ ఇన్చార్జి శ్యామ్ రాజ్, సీనియర్ నాయకులు ఎక్కాలానందు, గంధమాల ఆనంద్ గౌడ్ ,అజయ్ కుమార్, వినోద్ యాదవ్, నందకిషోర్ యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఐటీహబ్, ఇక్కడ అభివృద్ధి చేసింది

బీఆర్ఎస్ ప్రభుత్వమే





నవతెలంగాణ-ఓయూ

గత 10 సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందో, సంక్షేమ కార్యక్రమాలు ఏ స్థాయిలో ప్రజలకు అందాయో అందరికి తెలుసునని రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం హబ్సి గూడ డివిజన్‌లో ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి నివాసంలో సోమ వారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇన్చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో మన ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో అద్భుతమైన ప్రగతి సాధించామని, ఉప్పల్ స్కైవాక్ కావచ్చు, డ్రయినేజీ వ్యవస్థ, వైకుంఠ దామాలు కావచ్చు అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం ఒక్క మినీ ఇండియా ఇతర రాష్ట్రాల నుండి ఇతర దేశాల నుండి సైతం వచ్చి ఇక్కడే నివసిస్తున్నారని, ఇక్కడ కేసీఆర్ నేతృత్వంలో ఐటీ కంపెనీలు, ఇతర పరిశ్రమలు ఎన్నో ఉన్నాయన్నారు. బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మేము అందరం కలిసికట్టుగా పనిచేస్తున్నామని, బీఆర్ఎస్ విజయానికి అందరూ కృషి చేయాలన్నారు. కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు పోదామని, రాజిరెడ్డి ఈ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాల్లోఎంతో అభివృద్ధి చేశారని, ఇవాళ ఎక్కడ చూసిన బీఆర్ఎస్ వైపే చూస్తున్నారన్నారు. 3వ తేదీన ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. మన ఉప్పల్ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని స్కైవేలు, ఫ్లైవర్‌లు ఏర్పాటు చేశారు. రేవంత్‌రెడ్డి చిప్‌ట్రిక్స్ ప్లే చేస్తున్నారని, కొడంగల్‌లో రేవంత్ రెడ్డికి ఓటమి తప్పదన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ గత 23 ఏండ్లుగా కేసీఆర్‌తో ఉన్న అను బంధాన్ని గుర్తు చేసుకుంటున్నానని ఆయన అన్నారు. పార్టీ పెట్టిన కొద్ది రోజులల్లోనే నేను పార్టీలో జాయిన్ అయ్యాను. కేసీఆర్ నాకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారు. ఉప్పల్‌లో స్కైవే, ఫ్లైఓవర్‌లు, శిల్పారామంతో పాటు 24 బస్తీ దవాఖా నలు, ఒక డిగ్రీ కాలేజ్, 3 గురుకులాలు ఇక్కడ నిర్మాణం చేసుకున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ ఆదేశాల మేరకు శక్తివంచన లేకుండా పని చేసి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించుకుంటామని, ఉప్పల్‌లో గెలిచేది కూడా బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అంటూ గెలుపు ధీమా వ్యక్తం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొ రేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్‌లు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు

● ఓయూలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-ఓయూ

ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో టెక్నాలజీ కాలేజీ విద్యార్థులు కెమికల్, ఎం ఫార్మసీ, ఫుడ్ అండ్ టెక్నాలజీ డిపార్టుమెంట్‌లో సోమవారం ఎస్ఎఫ్ఐ సభ్యత్వం 386 నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షులు, కార్యదర్శి ఆంజనేయులు, రవి నాయక్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సభ్యత్వం నమోదులో భాగంగా విద్యార్థులు పెద్ద ఎత్తున నమోదు చేశారన్నారు. కాలేజీలో, హాస్టల్లో అనేక సమస్యలు తెలుసుకున్నారు. టెక్నాలజీ కాలేజీకి సంబంధించిన అబ్బాయిలు, అమ్మాయిల వసతి గృహాలలో సరైన మౌలిక సదుపాయాలు లేవని విద్యార్థులు ఎస్ఎఫ్ఐ కమిటీకి తెలిపారు. హాస్టల్లో ఒక రూమ్‌లో నాలుగు బెడ్స్ పైన 8 మంది విద్యార్థులు నిద్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించడం లేదని, పరిశుభ్రత పాటించడం లేదని విద్యార్థులు బాధపడుతున్నారన్నారు. పైసమస్యల గురించి అడుగుతున్న విద్యార్థులకు సంబంధించిన వార్డెన్, కేటేకర్ అడ్మిషన్ క్యాన్సిల్ చేసుకోండి అని విద్యార్థులకు హుకుం జారీ చేస్తున్నారన్నారు. తక్షణమే టెక్నాలజీ కాలేజీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని యూనివర్సిటీ అధికారులను హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. లేని ఎడల విద్యార్థులను అందర్నీ కలుపుకొని అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తా మని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులురాజు, సందీప్ పాల్గొన్నారు.

మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్‌ఆఫీస్ కార్యాలయంలో ,పెద్దింటి కుమార్ అధ్వర్యంలో రహమత్ నగర్ డివిజన్ రాజీవ్ గాంధీ కు చెందిన యువకులు, కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాగంటి గోపీనాథ్ వారికి పార్టీ కండువలు కప్పి సాదరం ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతని అన్నీ విధాలా బీఆర్ఎస్ పోత్సహి స్తుందని, ఎస్‌పిఆర్‌హిల్స్‌లో 8ఎకరాలలో గ్రౌండ్ నిర్మించారని, ప్రతి సంవత్సరం యువత కోసం టోర్నమెంట్లు నిర్వహించి ,యువతలో ప్రతిభను గుర్తుంచి బహుమతులు అందజేస్తు న్నట్లు తెలిపారు. యువత తప్పని సరిగా ఓటు హక్కుని వినియోగించుకోవాలని, దేశానికి యువత ఎంతో అవసరం అని సరైన వారిని గెలిపించి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు. పెద్దింటి హరీష్ కుమార్, బబ్లు, నిఖిల్ కుమార్, మల్లేష్, వెంకట నేష్,దినేష్, వంశీ, కిషోర్, నితిన్, మిత్ర బృందం పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

రహమత్ నగర్ డివిజన్‌లో జూబ్లీహిల్స్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ భారీ ర్యాలీతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా స్థానిక నాయకులు, యువకులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవా రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రమోద్ సావంత్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తుందని, రాష్ట్రంలో అవినీతి పాలన, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గంలో ఎమ్మెల్యే అవినీతి పాలన ఎండగడుతూ, ఎప్పుడు ప్రజల మధ్యలో ఉండే లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ అసెంబ్లీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కిలారి మనోహర్ కొలను సత్యనారాయణ, గంగరాజు, వెంకటేష్, ప్రేమ్ కుమార్, సతీష్, రూప, షర్మిల జాదవ్, కళావతి, ఇంకా అనేకమంది మహిళలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. బోరబండ, మధురనగర్, ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు, అధికారులు సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొని, ప్రచారం ప్రశాంతంగా జరగాలని ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయం

● ప్రజా సంక్షేమం..రికార్డు స్థాయిలో అభివృద్ధే మాకు శ్రీరామరక్ష

● డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు



నవతెలంగాణ-ఓయూ

గడచిన 50 సంవత్సరాల కాలంలో చేపట్టలేని అభివృద్ధి పనులను కేవలం 9 సంవత్సరాల్లో ప్రారంభించి పూర్తి చేశామని, సికింద్రాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో కొత్తదశ, దిశ చేపట్టామని, సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార పాదయాత్రలో భాగంగా సోమవారం తార్నాక డివిజను పరిధిలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్‌రెడ్డితో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ ప్రదేశాల్లో మహిళలు సంప్రదాయ బద్ధంగా మంగళ హారతులు పట్టి స్వాగతం పలకడంతో వివిధ ప్రాంతాలు గులాబీ మయంగా మారాయి. ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించడంతో పద్మారావుగౌడ్ తో పాటు బీఆర్ ఎస్ నేతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఉపకరించే సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని వాటిని ప్రజ లు సద్వినియోగం చేసుకొనేలా తాము చొరవ చూపి ఏర్పాట్లు చేశామని తెలిపారు. తమకు మరోసారి ఎంఎల్ఏ గా అవకాశాన్ని కల్పించాలని పద్మారావుగౌడ్ విజ్ఞప్తి చేశారు.డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు కంది శైలజ, రాసురి సునీతలతో పాటు బీరాస సీనియర్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లాలాపేట, సత్య నగర్, లక్ష్మి నగర్, సిరిపురి కాలనీ, చంద్ర బాబు నగర్,తదితర ప్రాంతాల్లో పద్మారావు పాదయాత్ర సాగింది.

కృష్ణారావుకు ఓటు వేసి గెలిపించండి



● కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని శేషాద్రి నగర్ కాలనీలో ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధిని వివరిస్తూ, ఇంటింటికి తిరిగి కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కృష్ణారావుని తిరిగి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కూకట్‌పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి ఆదరణ



● కార్పొరేటర్ మేకల సునీత

నవతెలంగాణ-మల్కాజిగిరి

రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ వీణపాణి నగర్ బ్యాంక్ కాలనీ తదితర ప్రాంతాలలో ఆమె ఇంటింటికి తిరుగుతూ మర్రిని గెలిపించాలని కరపత్రాలను పంపిణీ చేశారు. టీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి మర్రిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జ్ ఆర్ జితేందర్ రెడ్డి, నాయకులు మేకల రాము యాదవ్, పి.వి సత్యనారాయణ, బాచు ఆర్యవైశ్య సంఘం దేశ సంఘం నియామక పత్రం సిద్ధిరాములు, నరహరి లక్ష్మణ్, యాదవ్ శ్రీనివాసచారి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను గెలిపించాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని గెలిపించాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు కోరారు. సోమవారం డివిజన్ పరిధిలోని 6వ ఫేస్‌లో ఆయన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషితో కేపీహెచ్‌బీ డివిజన్‌ను ఎంతో ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దమన్నారు. ఎన్నో ఏండ్లుగా ఉన్న ట్రాఫిక్ ఇబ్బందులను కడతేర్చేందుకు ఎక్కడికి అక్కడ ఫ్లైఓవర్లు నిర్మించుకున్నామన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే కృష్ణారావును అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సురేష్ రెడ్డి, నారాయణ రాజు, మాజీ కౌన్సిలర్ ధనలక్ష్మి, రేష్మ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు, బీసీ బంధు ,మైనార్టీ బంధు, పేదవాడు ఇండ్లు నిర్మించుకోవడానికి ఇస్తామన్న మూడు లక్షల రూపాయలు, అందించడంలో వైఫల్యం చెందినందుకు 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 150 మంది, రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు,పెద్దలు కె.యం.ప్రతాప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.. ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసే, కోలన్ హన్మంత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు షేక్ బాబు మియా, బుచ్చిరెడ్డి, షేక్ గౌస్, లింగం, షేక్ అతిల్, మల్లారెడ్డి, భాగ్య, లక్ష్మి, శిరీష, రేవతి, లావణ్య, సుజాత తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 127 రంగారెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లయ్య, పాషా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కి యువశక్తి తోడైతే అభివృద్ధి సాధ్యం

● ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

131 డివిజన్ - గణేష్ నగర్‌లో కుత్బుల్లాపూర్ మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో గణేష్ నగర్ యూత్ యువజన నాయకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో యువశక్తి తోడైతే రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు డి.సంతోష్ కుమార్, ఎస్.శివ సాయికుమార్, ఎస్.వరుణ్ తేజ, జె.యశ్వంత్ కుమార్, జె.అభిరామ్, రాఘవేంద్ర, జి.మహేష్, చెన్నకేశవ, వెంకటేశం, ప్రకాష్, ఆర్. ప్రదీప్, వెంకటేష్, నాగరాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గౌరీష్ , బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్తి రెడ్డి, గణేష్ నగర్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ వనం శ్రీనివాస్, గణేష్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహ రెడ్డి, వార్డ్ మెంబర్ యాదగిరి, సంజీవరెడ్డి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. సోమవారం గాజులరామారం డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రగిరి రాజా ఆధ్వర్యంలో రోడమేస్త్రీ నగర్ -(బి) కు చెందిన 50 మంది కాంగ్రెస్ యువకులు, ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాధారణగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా కుత్బుల్లాపూర్‌లో పెద్ద సంఖ్యలో చేరడం పార్టీకి మరింత బలం పెరిగిందన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరికి సముచితస్థానం దక్కుతుందన్నారు. పార్టీలో చేరిన వారు అమీర్, అబేద్, సర్ఫరాజ్, అబేద్ హష్మీ షాదుల్లా, ఇస్మాయిల్, ఇంతియాజ్, రియాజ్, మహమ్మద్ భాయ్, అర్షద్, 50 మంది చేరారు. అదేవిధంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్ కే అబేద్, చెట్ల వెంకటేష్‌ల ఆధ్వర్యంలో దేవేందర్ నగర్ బస్తీకు చెందిన ఎంఐఎం పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ నగర్ ప్రెసిడెంట్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అఫ్జల్ షేక్ వారి మిత్ర బృందం ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు అఫ్జల్ షేక్ మహమ్మద్, మహమ్మద్ యాదుల్, మహమ్మద్ సోఫీ, షైక్ ఫయాజ్, మహమ్మద్ యున్న, సాయి, బషీర్, సంపంగి సత్యనారాయణ, మహమ్మద్ సాబేర్, చేరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



6 గ్యారంటీలను వివరిస్తున్న బండి మనస్విని



నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధి మూసాపేట డివిజన్ ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్‌లో, సోమవారం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకురాలు బండి మనస్విని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి మహిళలే పునాదులని మనమంతా కలసికట్టుగా పార్టీని గెలిపించుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు పథకాలను ఇంటింటికి చేరవేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ గెలుపు దిశగా ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. కాంగ్రెస్ ప్రకటించిన మహలక్ష్మీ పథకం కింద ప్రతి నెలా రూ.2500, గ్యాస్ సిలిండర్ రూ.500, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తారని హమీ ఇచ్చారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిని కలిసి పట్టుదలతో గెలిపించుకోవడం కోసం కృషి చేయాలని చెప్పారు. కూకట్‌పల్లి ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వంతో విసుగు చెంది ఉన్నారని, ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడా జరగలేదని అది కేవలం ఒక కుటుంబానికి మాత్రమే పరిమితమైందని తెలిపారు.

అల్లూరి సీతారామరాజు విగ్రహ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం ప్రతిష్ట మొదటి వార్షికోత్సవం వేడుక అల్లూరి సీతారామరాజు, అభిమానుల, క్షత్రియ క్షత్రియ సేవా సమితి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 26వ డివిజన్ కార్పొరేటర్ రాఘవేంద్రరావు, సభ్యులతో కలిసి ప్రగతి నగర్ అల్లూరి సీతారామ రాజు సర్కిల్ వద్ద అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహ మొదటి వార్షికోత్సవం సందర్భంగా వేడుకలో పాల్గొన్నారు. అనంతరం అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, 25వ డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ ఎల్లయ్య, యం. అల్లూరి అభిమానులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | నవంబర్ 07, 2023 | www.navatelangana.com

అభివృద్ధి చేశాం ఆశీర్వదించండి : కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి, మాధవరం కృష్ణారావుకు మద్దతుగా సోమవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణి నగర్‌లో స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు పలకరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా గత తొమ్మిదిన్నరేండు ్గా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మందడి సుధాకర్ రెడ్డి, కళ్యాణి నగర్ అధ్యక్షులు మనోహర్ రెడ్డితో పాటు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు నాయకురాళ్లు, కార్యకర్తలు, కళ్యాణి నగర్ వాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

మర్రికి మద్దతుగా చికెన్ షాప్ అసోసియేషన్ సభ్యులు..



నవతెలంగాణ-మల్కాజిగిరి

చికెన్ షాప్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో అధ్వర్యంలో సోమవారం మల్కాజిగిరి నియోజకవర్గం, వినాయక నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఎస్ గార్డెన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డితో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బద్దం పరుశురాం రెడ్డి, మల్కాజిగిరి ఎలక్షన్, సర్కిల్ ఇన్‌చార్జి ఆర్.జితేందర్ రెడ్డి, కార్పొరేటర్ ఎకే. మురుగేష్ , జేఏసీ వెంకన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ చికెన్ ఓనర్స్ అసోయేషన్ తనకు మద్దతు తెలిపినందుకు ముందుగా చికెన్ ఓనర్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు. తమ విద్య సంస్థలో విద్యార్థులకు కొనుగోలు చేస్తున్న చికెన్,గుడ్లు అసోసియేషన్ సభ్యులు దగ్గర కొనుగోలు చేస్తాం అని అన్నారు. తన తల్లి పేరు అరుంధతి ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు అన్నీ వినియోగించుకోవాలని కోరారు. బద్దం పరుశురాం రెడ్డి మాట్లాడుతూ చికెన్ షాప్ ఓనర్స్‌అసోసియేషన్, బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపడం చాలా మించి నిర్ణయం అని అన్నారు .జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్ మాట్లాడుతూ.. చికెన్ ఓనర్స్ అససియేషన్ సభ్యులకు అందరికీ మర్రి అన్నీ విధాలుగా అండగా ఉంటాడు అన్నారు. బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు అర్.జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఐక్య మత్యమే బలం అని వినికిడికి ఈ రోజు చికెన్ ఓనర్స్ అసోషియేషన్ సభ్యులను చూస్తే అర్థం అవతుంది అని అన్నారు. తమకు ఏ సమస్యా వచ్చిన మర్రి రాజశేఖర్ రెడ్డి తమకు అండగా ఉండాలి అని కోరారు. శ్రీనివాస్ రెడ్డి,విజయ్,అజయ్ గౌడ్, గోపాల్ తో పాటు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికలకు అన్ని రకాల ఏర్పాట్లు

- వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన వ్యయ నియంత్రణ బందం నేతత్వం వహిస్తున్న డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ఎస్ఎచ్ అజయ్ బదూ, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ ఉన్నతాధికారులతో కలిసి వీడియో పాల్గొనగా, సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, ఎన్నికల అధికారులు శ్రీనివాసమూర్తి, నర్సింహ, కష్ణారెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనలు పాటిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు అధికారులు, పోలీసులు మొత్తం రూ.43,62,23,331 నగదు, బంగారం సీజ్ చేసినట్టు తెలిపారు. ఇందులో రూ.18, 95,31,161 నగదును, రూ. 24,66,92,170 విలువ గల ఆభరణాలు, 1,24,098 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. 645 ఎక్సైజ్‌శాఖకు సంబంధించిన కేసులు నమోదయ్యాయని, 321 మందిని అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. ఈ కేసుల్లో జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధికారులు అన్ని రకాల ధ్రువపత్రాలు పరిశీలించి అన్ని రకాల ఆధారాలు సరిగ్గా ఉన్న కేసులకు సంబంధించి రూ.13,18,81,448 నగదుకు గాను రూ.8,69, 30, 114 అప్పగించినట్టు తెలిపారు. సరైన ఆధారాలు లేని రూ.4,25 (నాలుగు కోట్ల ఇరవ్య ఐదు లక్షల) ఉన్నాయని తెలిపారు. గ్రీవెన్స్ కమిటీకి సంబంధించి వచ్చిన కేసులను పరిశీలించి సరైన ఆధారాలు ఉంటే వాటిని డిస్పోజ్ చేసినట్టు తెలిపారు. ఆయా కేసుల్లో ఇన్‌కమ్ ట్యాక్స్, కమర్షియల్ ట్యాక్స్, జీఎస్టీ వారికి సమాచారం అందించి కేసులకు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నట్టు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఇన్‌కమ్ ట్యాక్స్, జీఎస్టీ, కమర్షియల్ ట్యాక్స్ అధికారులతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్, తదితర బందాలతో ఇప్పటికే మూడుసార్లు ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహిచామని చెప్పారు. జిల్లాలో తనిఖీల సమయంలో రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు తదితరాలు లభిస్తే ఇన్‌కం ట్యాక్స్ వారికి పంపిస్తున్నామని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా, పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఈ విషయంలో పోలీసులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎంతో బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.

ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తా



- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో మరో మారు గెలిచి తాను కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తానని కాంగ్రెస్ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం రాత్రి నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ జేజే నగర్‌కు చెందిన తమిళలు జయరామన్ ,రాజ్ కుమార్, నర్సింగ్ రావు అరవింద్, ఫ్రాంక్లిన్‌ల ఆధ్వర్యంలో సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను చేసిన అభివృ ద్ధి పనులను చూసి మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని అంటున్నారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ లోనే అన్ని వర్గాలకు ప్రాధాన్యత లభిస్తుందన్నారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభు త్వంతోనే సాధ్యమ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, చాకో, మోతే సాయికు మార్, చిత్ర గోకుల్,అర్వ రాజు, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియాజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ ఎన్‌టీఆర్ పార్క్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మాజీ ఆల్విన్ కంపెనీ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

కారు గుర్తుకు ఓటేసి హ్యాట్రిక్ విజయాన్ని అందించండి..



- మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌తో కలిసి ఫతేనగర్ డివిజన్‌లోని వివిధ కాలనీలు అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ముందుగా భరత్ నగర్‌లోని సీనియర్ సిటిజన్స్‌తో సమావేశం నిర్వహించారు. అనంతరం జేపీ నగర్, భవాని నగర్, ఎల్బీఎస్ నగర్, ఇందిరా గాంధీపురం, సమతా నగర్ తదితర ప్రాంతాల్లో ఆయా కాలనీ ప్రజలతో మాట్లాడుతూ ఒకప్పుడు ఫతేనగర్ డివిజన్ ఏ విధంగా ఉందని, ఇప్పుడు గల్లీ గల్లీకి సీసీ రోడ్డుతో, ఇంటింటికి మంచినీళ్లతో ప్రజలు ఏ విధంగా జీవిస్తున్నారో అర్థం చేసుకోవాలన్నారు. 60 ఏండ్లుగా పాలించిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజల గురించి ఆలోచించిన పాపాన పోలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేండ్ల కాలంలో ఎంతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. అంతే కాకుండా సంక్షేమ పథకాలైన కల్యాణ, లక్ష్మి షాదీ ముబారక్, పింఛన్లు వంటివి ప్రజలకు అందిస్తూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే దానిని పునరుద్ధరించే చర్యలతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. అలాగే హైదరాబాదులో మరో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ అందుతుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. తిరిగి మళ్లీ మన హైదరాబాద్‌ను, తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిరిగి మళ్లీ ఎన్నుకోవాలని పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో తనను అఖండ మెజారిటీతో గెలిపిస్తారని కృష్ణారావు కోరారు.

స్ట్రీట్ ఫుడ్ గైడ్-2023 రూపకల్పన

నవతెలంగాణ-సిటీబ్యూరో

బోర్జో ఒక గ్లోబల్ ఇంట్ర-సిటీ డెలివరీ సర్వీస్. ఇది ఒక ఆహ్లాదకరమైన గిగ్ డెలివరీ రైడర్ల కోణం నుంచి తప్పక ప్రయత్నించాల్సిన స్ట్రీట్ ఫుడ్ గైడ్ 2023ని రూపొందించింది. వివిధ అభిప్రాయాలను సేకరించే ందుకు దేశవ్యాప్త సర్వేను బోర్జో నిర్వహించింది. ఇందులో వివిధ నగరాల్లోని 2వేలకంటే ఎక్కువ మంది డెలివరీ భాగస్వాములు తమ డెలివరీ పరిధిలో గల నోరూరించే ఆహార ప్రాధాన్యతలను, తిరుగులేని సిఫార్సులను వెల్లడించారు. పండుగల సీజన్ రాబోతున్నందున, స్ట్రీట్ ఫుడ్ తింటూ కొంత ఆనందాన్ని పొందే సమయం వచ్చింది.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఎన్ఎంసీ అధ్యక్షుడు రంగారాయప్రసాద్, సీనియర్ నాయకులు కొలన్ సునీల్ రెడ్డి నాగేష్ చారి, నాగరాజ్ యాదవ్, తలారి వీరేష్ ముదిరాజ్, దశరథి, రాము యాదవ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
మంగళవారం | నవంబర్ 07, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌తోనే బంగారు తెలంగాణ : తోటకూర సరిత, స్పందన



నవతెలంగాణ-మేడ్చల్

బంగారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ కుమార్తె, కోడలు డాక్టర్ సరిత, స్పందనలు అన్నారు. సోమవారం గుడ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట యాదవ్ ఆధ్వర్యంలో గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సరిత, స్పందనలకు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. త్వరలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, మీ కష్టాలు తీరుస్తుందని భరోసా నిచ్చారు. పేదలకు శాపంగా మారిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ యాదవ్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

కబ్జాల మల్లారెడ్డిని మేడ్చల్ ప్రజలు తరిమికొడతారు

- ఓటమి భయంతోనే కుటుంబమంతా రోడ్డుపైకి
- అహంకార మాటలకు ప్రజలు బుద్ధి చెబుతారు
- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్



నవతెలంగాణ-జవహర్‌నగర్

కబ్జాల మల్లారెడ్డిని మేడ్చల్ ప్రజలు తరిమి కొడతారని, ఓటమి భయంతోనే కుటుంబమంతా రోడ్డుపైకి వచ్చి కొత్త నాటకాలు ఆడుతున్నారని, ఎన్ని చేసినా ఈ ఎన్నికల్లో మల్లారెడ్డిని ప్రజలు ఇంటికే పరిమితం చేస్తారని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. సోమవారం కార్పొరేషన్‌లోని సంతోష్ నగర్‌కు చెందిన 1000 మంది బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలను మోసం చేసిన బీఆర్ఎస్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి నిలువునా మోసం చేసిన బీఆర్ఎస్ ఇంటికి పంపుతారని ధీమా వ్యక్తం చేశారు. 58, 59జీవో పేరుతో కోకాపేటలో విధించే ఛార్జీలను జవహర్ నగర్‌లో విధిస్తూ డబ్బు చెల్లించాలని లేదంటే ఇండ్లను కూల్చివేస్తామని జేసీబీతో ఇంటిపైకి రావడం సబబు కాదన్నారు. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయన్నారు. మేడ్చల్ వ్యాప్తంగా కబ్జాలకు పాల్పడుతూ అడ్డగోలు సంపాదనతో విర్రవీగుతున్న మల్లారెడ్డిని ఇంటికే పంపించాలన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు నాతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. ప్రచారంలో ప్రజలు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక మొఖం చాటేస్తున్నారని విమర్శించారు. చేతి గుర్తుపై ఓటు చేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నిహారికగౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, అనంతలక్ష్మి, సదానంద్, కాయిత రాజు యాడవ్, వేణు, రఫిక్, ప్రభాకర్, రాజేశ్వర్‌రెడ్డి, సంతోష్‌తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో కారు స్పీడ్‌కు ఎదురులేదు



- ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి
- ప్రచారంలో కనపడని ప్రతిపక్ష పార్టీలు

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లో కారు స్పీడ్‌కు ఎదురులేదని ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. పదేండ్లుగా కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఉప్పల్‌లో ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి అద్భుతమైన ప్రగతి సాధించాని తెలిపారు. ఉప్పల్ స్కై వాక్, డ్రయినేజి వ్యవస్థ, వైకుంఠధామాలు, ఇతర అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. ఇతర రాష్ట్రాల కార్మికులు ఇక్కడ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఐటీ కంపెనీలు, ఇతర పరిశ్రమలు ఉండడంతో అందరికీ ఉపాధి దొరుకుతుందన్నారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలందరినీ కలుపుకుని కష్టపడి పార్టీని గెలిపిద్దామన్నారు. ఉప్పల్‌లో మరోసారి గెలిచి కేసీఆర్‌కు గిఫ్ట్‌గా ఇద్దామన్నారు. ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి తండ్రి లాగా చూశారని తెలిపారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ సహకారంతో ఉప్పల్‌లో స్కైవే, ఫ్లై ఓవర్‌లు, శిల్పారామం, బస్తీ దవాఖానలు, డిగ్రీ కాలేజ్, మూడు గురుకులాలు నిర్మాణం చేశామని తెలిపారు. నేను అలిగితే తండ్రిలా మళ్లీ పిలుచుకుని మాట్లాడారని గుర్తు చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు మాటను జవదాటనని చెప్పారు. బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ లు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో వజ్రేష్ యాదవ్ గెలుపు తథ్యం



- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన బొమ్మరాసిపేట ఎంపీటీసీ ఇందిరా

నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, మేడ్చల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ గెలుపు తథ్యమని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట ఎంపీటీసీ ఇందిరా కాంగ్రెస్‌లో చేరారు. ఆమెకు సుధీర్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బొడుప్పల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, ఎంసీపల్లి వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారీగా మద్యం, మత్తు పదార్థాల పట్టివేత



నవతెలంగాణ-ఉప్పల్

ఎన్నికల సందర్భంగా మల్కాజిగిరి డివిజన్ పరిధిలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో అక్రమ మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పట్టుబడ్డాయి. మల్కాజిగిరి, ఉప్పల్, ఘట్కేసర్ స్టేషన్ పరిధిలో 9, అక్టోబర్ నుంచి 6 నవంబర్ వరకు నమోదు చేసిన కేసులు, సీజ్ చేసిన ప్రాపర్టీ వివరాలు తెలిపారు. అక్రమ మద్యం కేసులు -255, అరెస్టులు -76 మంది ముద్దాయిలు, వాటి విలువ రూ.2,56,00,000 అని తెలిపారు. 54,763 వేల లీటర్లు మద్యం పట్టుబడినట్లు పేర్కొన్నారు. 16 గంజాయి కేసులలో 19 మందిని అరెస్ట్ చేసి రూ.27,31,250 విలువ కలిగిన 112కిలోల గంజాయి సీజ్ చేశామని తెలిపారు. 30 లక్షల విలువ కలిగిన (6) లీటర్ల హాశిష్ అయిల్ సీజ్ చేశామని తెలిపారు. అక్రమ మద్యం, గంజాయి రవాణా చేస్తున్న 8 వాహనాలను సీజ్ చేశామని, మొత్తం 274 కేసులు నమోదు చేసి 97 మందిని అరెస్ట్ చేసి, 2 కోట్ల 56 లక్షల విలువ కలిగిన మద్యం, గంజాయి సీజ్ చేశామని తెలిపారు. ఎవరైనా అక్రమ మద్యం నిల్వ గురించి తెలిస్తే క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. 1) 8712658736 ఘట్కేసర్ ఇన్స్‌స్పెక్టర్ 2)8712658737 మల్కాజిగిరి ఇన్స్‌స్పెక్టర్ 3) 8712658738 ఉప్పల్ ఇన్స్‌స్పెక్టర్ ఎన్నికల సందర్భంగా 24/7 ప్రాతిపదికన మల్కాజిగిరి సూపరింటెండెంట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్‌స్పెక్టర్ 8712658759 సమాచారం ఇవ్వచ్చని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీరప్ప గడ్డ యూత్ కాంగ్రెస్ నాయకుడు భానుగౌడ్ 120 మంది యువకులతో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగరావులు పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం భానుగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఖతం అయ్యిందన్నారు. రేవంత్‌రెడ్డి దొంగలకు టికెట్లు అమ్ముకున్నాడని ఆరోపించారు. ఉప్పల్ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్, కిషన్, శ్రీనివాస్, రాజ్ కుమార్, రామానుజన్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నారపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్ ఔట్ పేషెంట్, ఎన్‌సీడీ, (నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్), ఏఎన్‌సీ, (యాంటెనాటల్ కేర్), ఫార్మసీ ఓపీ, స్టాక్ రిజిస్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రగ్స్ స్టాక్ లభ్యతను పరిశీలించారు. రికార్డులు, ఔషధాల నిర్వహణ విధానం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ వ్యాధి నిర్ధారణ, నిర్వహణ, ఫార్మాకోథెరపీ, చికిత్స లక్ష్యాలు వంటి నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్, మాతశిశువు హెల్త్ సర్వీసెస్ కార్యకలాపాలను నిశితంగా పర్యవేక్షించాలని వైద్య అధికారిని ఆదేశించారు. డాక్యుమెంటేషన్ నిర్వహణ, ఆన్‌లైన్ పోర్టల్‌లు సమయాల ప్రాముఖ్యత తెలిపారు. వచ్చే వారం మరో సమీక్ష ఉంటుందని, ఆలోపు అన్ని సమస్యలను షార్ట్‌ఫాల్స్ సరిచేయాలని ఆదేశించారు.

ఈనెల 11న మాదిగల విశ్వరూప మహాసభ

నవతెలంగాణ-జవహర్‌నగర్

ఈనెల 11న పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించి మాదిగల విశ్వరూప మహా సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ అన్నారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నందమూరినగర్ రామచందర్ మాదిగ, కొత్త నరేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విశ్వరూప సభ కరపత్రావిష్కరణ చేశారు.

ఓజల శ్రీనివాస్ మేరుకు ఘనంగా సన్మానం



నవతెలంగాణ-శామీర్‌పేట

రాష్ట్ర మేరు సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు రామగిరి యాదగిరి జిల్లాస్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ముడుచింతలపల్లి మండల మేరు సంఘం అధ్యక్షులు ఓజల శ్రీనివాస్ ఏండ్లుగా ఉత్తమ సేవలందించినందుకు జిల్లా అధ్యక్షుడు శాలువాతో సత్కరించారు.

మల్లాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని మల్లాపూర్ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థాని క కాలనీల్లో చేసిన అభివృద్ధి పనులను తెలిపారు. ఓల్డ్ మల్లాపూర్ డివిజన్‌లోని JNNURM ఫేజ్-1 పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని బొంతు శ్రీదేవి గడప గడపకూ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి గెలిపించాలని మద్దతుగా చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ ఆధ్వర్యంలో శివసాయి నగర్ కాలనీలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సోమవారం గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కుషాయిగూడకు చెందిన విద్యార్థులు



నవతెలంగాణ-కాప్రా

ఖమ్మంలో వర్తక సంఘం భవనం, కిన్నెర స్వామి థియేటర్ వద్ద నిర్వహించిన 27వ జాతీయస్థాయి కరాటే పోటీల్లో సుమన్ షోటోకాన్ స్పోర్ట్స్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్ చర్లపల్లి, కుషాయిగూడకు చెందిన విద్యార్థులు 4 బంగారు పతకాలు, 1 వెండి పతకాలు సాధించారని కరాటే మాస్టర్ బుడిగే రవికుమార్‌గౌడ్ తెలిపారు. శ్రీశాంత్‌గౌడ్, కుషాల్, సర్వేశ్వర్, సాయి ప్రతీక్‌శర్మ బంగారు పతకాలు సాధించగా, నిహాల్ వెండి పతకం సాధించారు. ఈ పోటీలను నిర్వహించిన కరాటే మాస్టర్ బుడిగె రవికుమార్ గౌడ్‌ను సినీ నటుడు కరాటే చైర్మెన్ సుమన్ శాలువతో సన్మానించి మెమొంటోను అందజేశారు. గెలిచిన విద్యార్థులకు పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు.

లక్ష్మారెడ్డిని గెలిపించాలని కార్పొరేటర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అన్నారు. సోమవారం మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్, ఎన్టీఆర్ నగర్ కాలనీలలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి గడప గడపకూ ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాలనీ వాసులు చెప్పడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిదన్నారు. అధికారంలోకి రూ.400లకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి, ప్రతి ఇంటికీ రూ.15 లక్షల వరకు ఆరోగ్య బీమా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ మధు, వాసు, అంజి, భీష్మాచారి, మంజుల, రాజు, బాలరాజు, కరుణాకర్, నర్సింహ, విష్ణు, సుశీల్, చారి , శేఖర్ గౌడ్, నరేందర్, అహ్మద్‌ఘోరి తదితరులున్నారు.

అభివృద్ధిలో తెలంగాణ అన్ని రంగాల్లో ఆదర్శం

- హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ



నవతెలంగాణ-ఘట్కేసర్

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ అన్నారు. ఆదివారం రాత్రి ఘటకేసర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి మల్లారెడ్డితో కలిసి మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో అందరూ ముఖ్యమంత్రులేనని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చావును లెక్క చేయకుండా తెలంగాణ సాధించారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పదేండ్లలో దేశంలోనే నంబర్‌వన్‌గా అభివృద్ధి చేశారని తెలిపారు. ఐటీ మంత్రి కేటీఆర్ ఎన్నో పరిశ్రమలు తెచ్చి ఐటీ రంగంలో అగ్రస్థానంలో నిలిపారని చెప్పారు అంతకుముందు మల్లారెడ్డి మాట్లాడు తూ ప్రజలు బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతు న్నారని చెప్పారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ సారి గెలిపిస్తే వాచ్‌మన్‌గా పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్, వైస్‌చైర్మెన్ మాధవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దయాకర్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్దాం : బండారి



నవతెలంగాణ-కాప్రా

ప్రజల కోసం ఐకమత్యంగా పనిచేస్తూ సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్దామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. చర్లపల్లి డివిజన్ మారుతీ ఎన్‌క్లేవ్ కాలనీ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా కాలనీని ఆదర్శంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గొల్లూరి అంజయ్య, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, గంప కృష్ణ, సారా అనిల్ ముదిరాజ్, కొండగళ్ల అశోక్, సింగిరెడ్డి నరసింహారెడ్డి, బాలాజీ నాయక్, షాబాద్ దామోదర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, దుర్గారెడ్డి, చలమారెడ్డి లక్ష్మీనారాయణ నరసింహ గౌడ్ శ్రీనివాస్, ఆదిమహావిష్ణు, యాదగిరి పాల్గొన్నారు.

కబ్జా ఆరోపణలపై సమావేశానికి ముఖం చాటేసిన మంత్రి మల్లారెడ్డి : భూ బాధితులు



నవతెలంగాణ-మేడ్చల్

భూ కబ్జా ఆరోపణలపై నిరూపించడానికి ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి మల్లారెడ్డి ముఖం చాటేసారని భూ బాధితులు ఆరోపించారు. సోమవారం మేడ్చల్ మండల పరిధిలోని మైసమ్మగూడ మల్లారెడ్డి యూనివర్సిటీ వద్ద భూకబ్జా ఆరోపణలకు బహిరంగ చర్చకు వస్తానని శనివారం నగరంలోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి వెల్లడించారు. కాగా సోమవారం సీనియర్ జర్నలిస్టు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భూ బాధితులు మాట్లాడుతూ మేడ్చల్ మండల పరిధిలోని మైసమ్మగూడ సర్వే నెం 648/1,650,650/2లో అప్పటి గుండ్ల పోచంపల్లి గ్రామ పంచాయతీలో 1989లో అనుమతులు పొందిన మల్లికార్జున నగర్ లేఔట్ సుమారు 366మంది సభ్యులతో ప్రతి ఒక్కరికి 200గజాలతో శ్రీమల్లికార్జున నగర్ లే ఔట్ ఏర్పాటు అయ్యిందని భాదితులు తెలిపారు. మద్దుల శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి 2020 ఏడాదిలో నకిలీ దస్తావేజులతో మల్లారెడ్డికి చెందిన విద్యా సంస్థలకు తమ స్థలాన్ని విక్రయించారని బాధితులు తెలిపారు. శ్రీమల్లికార్జుననగర్ వెంచర్ నిర్వాహకులు నర్సింహరాజు మద్దుల శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తిని ఇదేంటని ప్రశ్నించగా ఈ స్థలం నాదనీ ధరణి పోర్టల్‌లో నా పేరు ఉందని సమాధానం ఇచ్చారని తెలిపారు. సోమాజీగూడ ప్రెస్‌కబ్ల్ లో శనివారం జరిగిన మీట్ ది ప్రెస్‌లో భా కబ్జాలను మంత్రి మల్లారెడ్డి ఖండిచారు. ఆ సమావేశంలో మంత్రి మల్లారెడ్డిని మీ యూనివర్సిటీ పక్కన స్థలం కబ్జా చేశారని మీ అబ్బాయి మహేందర్‌రెడ్డి పేరున ఎలా వచ్చిందో తెలపాలని బాధితులు నిలదీశారు.దానికి మల్లారెడ్డి స్పందిస్తూ నేను ఒక్క గుంట కూడ కబ్జా చేయలేదని నిరూపించాలని మంత్రి మల్లారెడ్డి సవాల్ చేశారు. మైసమ్మగూడలో తన యూనివర్సిటీకి విలేఖరులతో కలిసి వస్తే నేను నా నిజాయితీ నిరుపిస్తామని ప్రతి సవాల్ విసిరిన మల్లారెడ్డి...సోమవారం విలేఖరుల సమావేశంకు గైహాజరైన మంత్రి మల్లారెడ్డి తాను భూ కబ్జా చేశాడు కాబట్టే మంత్రి వారి ప్రతినిధులు కూడారాలేదని శ్రీమల్లికార్జున నగర్ భూ భాదిత సంఘం నాయకులు ఆరోపించారు. మంత్రి మల్లారెడ్డి కబ్జాల పర్వం వేల ఎకరాలు వరకు కొనసాగుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారని బాధితులు ఆరోపించారు. మంత్రి మల్లారెడ్డి చేసిన అక్రమ కబ్జాలు ఎక్కడ బయటపడతాయోనని ముఖం చాటేసాడని బాధితులు ఆరోపించారు. యజమానులకు సరైన సమాధానం చెప్పేందుకు రాకపోగా ఫోన్ చేస్తే స్పందిచట్లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంజీవరావు, సురేందర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, అరుణ్ రావు, గంగరాజు అనే వ్యక్తులను రౌడీలతో కబ్జా చేయడానికి పంపుతున్నారని బాధితులు బోరుమ్మన్నారు. ప్రభుత్వం తమ స్థలాన్ని కబ్జాల నుండి కాపాడాలని, లేని పక్షంలో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ బెర్రీ ఈశ్వర్ పాల్గొన్నారు.



'కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి'

నవతెలంగాణ-సిటీబ్యూరో

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని 1969 తెలంగాణ ఉద్యమకారుల సమితి అధ్యక్షుడు, మాజీ మంత్రి మేచినేని కిషన్‌రావు డిమాండ్‌చేశారు. సోమవారం నగరంలోని తన నివాసంలో నిర్వహించిన తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుల సదస్సులో ఆయన మాట్లాడారు. కేసీఆర్ నిర్లక్ష్యంతోనే మేడిగడ్డ బ్యారేజీ కూలిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. 1999లో తాను ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించా నని తెలిపారు. ప్రముఖ ఇంజనీర్లు హన్మంతరావు, శ్రీనివాస్‌రావు సహా 12 మంది రిటైర్డ్ సీఈలతో తాను గోదావరి ప్రాజెక్టులపై విస్తృతంగా చర్చించానన్నారు. గోదావరి నదిపై చిన్న ఆనకట్టలు తప్ప పెద్ద ప్రాజెక్టులు కట్టొద్దని వాళ్లంతా సూచించారన్నారు. భారీ ప్రాజెక్టులు కడితే ఐదు, పదేండ్లకు మించి అవి ఉండవని, వరదలకు కొట్టుకు పోవడం ఖాయమని అప్పుడే హెచ్చరించారని చెప్పారు. తాను టీఆర్ఎస్‌లో జనరల్ సెక్రటరీగా పని చేసినప్పుడు ఇదే విషయం కేసీఆర్‌కు చెప్పానన్నారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టారని, ఇప్పుడు ఆ ప్రాజెక్టే రాష్ట్రాన్ని ముంచేసేది తయారైందన్నారు. ఇంకో ఐదు, పదేండ్లకైనా కాళేశ్వరం మొత్తం కొట్టుకుపోవడం ఖాయమన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
I.A.NO.474 OF 2022
IN
O.S.NO.174 OF 2022

BETWEEN:
Kanugu Srinivas Goud, Mentally Disabled person, represented his wife by name Kanugu Swarupa
...Petitioner/Plaintiff
AND
Kanugu Srinivas Goud and others
...Respondents/Defendants

To
1. Kanugu Srinivas Goud, S/o. Late Mallaiah, Age 36 years, Occ: RTC Driver at Uppal Depot, R/o. C/o. Uppal Depot, Uppal, Medipally Mandal, Medchal-Malkajgiri District.
10. Kanugu Anjaneyulu Goud, S/o. Late Ramaswamy, Age 48 years, Occ: Toddy Taper, R/o. H.No.4-117, Wangapally Village, Yadagirigutta Mandal, Yadadri-Bhongir District.
11. Kanugu Pedda Bhaskar, S/o. Late Balamallaiah, Age 31 years, Occ: Business, R/o. Seethaphal Mandi, Secunderabad.
12. Kanugu Chinna Bhaskar, S/o. Late Balamallaiah, Age 28 years, Occ: Business, R/o. Seethaphal Mandi, Secunderabad.
13. Kanugu Savithri, W/o. Late Balamallaiah, Age 48 years, Occ: House Hold, R/o. Seethaphal Mandi, Secunderabad.

NOTICE

That the above case is filed by the petitioner/plaintiff against the respondents/defendants for Partition and Separate Possession of the suit schedule property and also the above IA and the matter is posted on 14-11-2023 for your appearance. If you fail to appear on 14-11-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

// BY ORDER OF THE HON'BLE COURT//
S.SREEKANTH
Advocate,Bhongir.
Cell:9391099207.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL, AT : VISAKHAPATNAM
I.A 960 OF 2022
SA. No 289/2022

Between:-
Miss Nalluru Chitritha Chowdary
-Applicant
AND
Phoenix ARC Private Limited Rep. by its Authorized Officer & Others
ADDRESS OF RESPONDENTS
7.Mix.Sai Hariteja Polymers Private Limited Represented by its Managing Director Sri N. Srinivasa Rao R/o.Plot No.168, Phase-V.Extn.IDA, Jeedimetla, Hyd-55
......RESPONDENT

SUBSTITUTED SERVICES SUMMONS OF DEFENDANTS TO THE RESPONDENT NO.7

1.WHEREAS the Applicant has instituted an application against your bank U/S 17 of the Securitization & Reconstruction of Financial Assets and Enforcement of Security **Interest Act, 2002.** You are hereby summoned to appear and file for counter & reply if any before this Tribunal at 10.30 or at such time immediately thereafter according to the convenience of Tribunal on **29-11-2023** to answer the claim.
2. If you intend to file any documents, you may file the same with a fist along with the written statement.
3.You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed
4. Take notice that, in default of your appearance on the day mentioned herein before the proceeding will be heard and determined in your absence.
5. Given under my hand and seal of this Tribunal on this 27 day of September- 2023.

Signature of the Officer
Authorised to issue Summons

PUBLIC NOTICE

(Document Lost)

The general public is hereby informed that my client Sri G. Srinivas S/o. Late G. Sitaramaiah, has lost the original Registered link Documents. 1. Sale Deed No.6797 of 1981, dated 06.11.1981, registered before the District Registrar, Ranga Reddy District, at Musapet, executed by Fertilizer Corporation of India Employees Co-Operative Housing Society Limitedin favour of Smt. VadlapatlaSarala Devi with respect of the Schedule-A Property, mentioned below. 2. Sale Deed No.6849 of 1981, dated 07.11.1981, registered before the District Registrar, Ranga Reddy District, at Musapet, executed by Fertilizer Corporation of India Employees Co-Operative Housing Society Limited in favour of Smt. A. Usha Rani with respect of the Schedule-B Property, mentioned below. My client also has lodged a police complaint before Sanathnagar Police Station. The Public is hereby warned that any transaction whatsoever with respect to schedule property will be invalid and would be at theirown risk. No other person has any right, title or interest or charge or claim of any nature in relation to the Schedule Property. My client informs through this Notice that whosoever find the above Sale Deed may handover the same to me and not to enter any transaction in respect of the Suit Schedule Property.

Schedule –A Property

All that Plot bearing No.52, admeasuring 486Sq.Yds, in Sy.Nos. 124 & 125 Situated at Gachibowli Village, Sharelingampally Mandal (Old Rajendranagar Mandal) Ranga Reddy District and bounded by :-
NORTH: Plot No. 47, **SOUTH:** 25 Ft Road, **EAST:** Plot No.51, **WEST:** 30 ft Road

Schedule –B Property

All that Plot bearing No.93, admeasuring 491 Sq.Yds, in Sy.Nos. 124 & 125 Situated at Gachibowli Village, Sharelingampally Mandal (Old Rajendranagar Mandal) Ranga Reddy District and bounded by :-
NORTH: Plot No. 94 of Smt. D. ArunaKumari, **SOUTH:** 25 Ft Road, **EAST:** Plot No.92 of Sri V. Umamaheshwara Rao, **WEST:** 30 ft Road.

Anurag & Mohan Associates (Advocates)
Office at; H.No.5-8-342, Flat No.402, Govindu Marvel, Vamshiram Homes, Chirag Ali Lane, Abids, Hyderabad-500001. **Call: 9849953939**

IN THE COURT OF THE Vth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO. 4515 OF 2021

Between:
A.S.Laxminaryana
......Petitioner/Plaintiff 's
AND
A.S.Ramulu
.....Respondent/Defendants

To,
1) A.Jaya Sri W/o. A.Gyaneshwar,
2)A.DivyaKanth,S/o.A.Gyaneshwar
Both are R/o.SRT/12,Sanathnagar, Hyderabad.
3) A.Eshwaramma W/o.A.S.Laxminarayana,
4) A.Suryanarayana S/o. A.R.Satyanarayana,
Aged about 58 yrs, Occ: Business, Both are R/o. SRT/730, Sanath nagar, Hyderabad.

Please take Notice that the Plaintiff herein filed Injunction suit against you and others., and same is posted on **16.11.2023** for your appearance in the above court at 10.30 A.M., if you fail to attend the court on that day the matter will be heard and decided against you.

(BY ORDER OF THE COURT)
P.SUNIL KUMAR
P.VINIL KUMAR
ADVOCATE.
1-6-212/3B, Om Sai Building
Near Sunnam Batti, Bus Stop
Parsigutta, Hyderabad
Cell no. 9246347520, 9246357520

IN THE COURT OF THE HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE CUM XV ADDL METROPOLITAN MAGISTRATE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUKATPALLY
O.S.NO. 595 OF 2023

Between:
1. Sri Kunchala Pichaiah.S/o, K.NAGAIAH Aged about 65 years. Occ: Business. R/o. H.No.15-38-1149, KPHB Colony, Kukatpally, Hyderabad.
2.Sri Kunchala Madhava, S/o. Sri K.Pichaiah, Aged about 47 years. Occ: Business. R/o, H.NO. 3-86. Vaddera Bazar, Pedakanlagunta Village. KondepiMandal, Prakasham District.
3. Sri Kunchala Manohar, S/o Sri. K. Pichaiah, Aged about 43 years, Occ: Business, R/o. H.No. EWS-1149, KPHB Colony, Kukatpally. Hyderabad.
4.Sri Kunchala Mallikarjuna, S/o Sri.K.Pichaiah. Aged about 36 years, Occ: Business, R/o.H.No EWS 1149, KPHB Colony, Kukatpally, Hyderabad.
.....Plaintiffs
AND
1. The Mandal Revenue Officer. Kukatpally Mandal, At. Kukatpally, Hyderabad-500072
2. All Concerned
.....Defendants

NOTICE

Please take notice that, the Plaintiffs in O.S. No.595 Of 2023, on the file of the Hon'ble IV Addl Junior Civil Judge Cum XV Addl Metropolitan Magistrate. Kukatpally. Medchal-Malkajgiri District. At: Kukatpally, filed a suit for Declaration of Legal Heirs of deceased Late Kunchala Pitchamma. W/o. Sri Kunchala Pichaiaha gainst you with regard to the House bearing No.556- LIG. (M.C.K House no. 15-31-VII-L-556), with a built up area of 320.625 Sq. Feet of R.C.C. and land admeasuring 88.0 Sq Yards, or equivalent to 73.576 Square Meters. Situated at Phase-VII, KPHB Colony, Kukatpally Village. Balanagar Mandal, Under GHMC Kukatpally Circle. Ranga Reddy District (Presently in Kukatpally Mandal. Medchal-Malkajgiri District), Telangana State, wherein the Hon'ble Court was pleased to Ordered publication to serve the notices to you above defendants and the same is posted to **14-11-2023 at 10.30 AM,** for your appearance as such make it convenient to appear before the Hon'ble court and if you fail to appear before the Hon'ble court, the matter will be decided on merits. Hence the Notice.

(BY ORDER OF THE COURT)
(M/S. MALLU VISHNU VARDHAN REDDY)
ADVOCATES
O/o. Chambers. 202. Plot no. 1272. Second Floor, Beside KUN Hyundai Service. Raja Rajeswan Nagar, Kondapur. Serilingampally. Hyderabad-500084

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT : HYDERABAD
O.S.NO.2238 OF 2019

Betweent
Canara Bank, Pathergatty Branch, Hyderabad
.....Plaintiff
AND
Sri Madiveni Lokesh and another
.....Defendants

To,
1.Sri Madiveni Lokesh S/o.Madiveni Shiva, aged about 21 years, Occ: Business, R/o H.No. 13-1-696, Poosala Basti, Mangalhat, Hyderabad - 500006, PH.NO: 7036833558
2.Sri Ramana Kumar Kaveti S/o.Late.Veeresh Lingam K., aged about 53 years, Occ:Govt,Servant R/o.H.No.13-1-683/1, Behind Police Station, Hyderabad - 500006. PH NO: 9533144262

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.79,682/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **13th November, 2023, at 10.30 am**. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
N.VENUGOPALA RAO
ADVOCATE
1-2-234/2/1, Plot.No.2/p, Road No.4, S.R.L. Colony, Kothapet, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE TELENGANA STATE WAKF BOARD AT: HYDERABAD
O.S. NO.11 OF 2023

BETWEEN:-
M.A. QADEER
.....PLAINTIFF
AND
MR. NARSIMLU & OTHERS
.....DEFENDANTS

NOTICE

To
NAJEEB S/O M.A. MAJEED, Major - R/o Narayankhed, Sangareddy District

Please take Notice that the Plaintiff filed a suit for injunction in respect of wakf property against you and others. Notice(s) send to you through registered post acknowledgement due are returned with an endorsement that You were absent for 7 days. Therefore, the Hon'ble Tribunal in view of your deliberate avoidance to receive the Notice has been pleased to order publication. Hence you are directed by the Hon'ble Tribunal to be present on **23rd Nov. 2023 at 10.30 a.m.** in person or through advocate failing which appropriate orders will be passed against you.

(BY THE ORDER OF THE COURT)
FAROOK SALAHUDDIN,
M.A.QAYOOM
ADVOCATES
#20-4-194/7/14/1, New Road, Shahalibanda, Hyd-02 (TS)

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO.1111 OF 2022

Between:-
Union Bank of India, (A Govt of India undertaking) (formerly) Andra Bank rep.by Manager, Credit Card Division, Head Office, Koti, Sultan Bazar, Hyderabad
......Plaintiff
AND
Mohsin Khan, S/o.Mr.Md.Pasha Khan Aged about 30yrs, Occ: Business,13-4-103/F/A, Karwan Road, Tappa Chabutar, Hyderabad - 500067
or
Mr.Mohsin Khan, S/o.Mr.Md.Pasha Khan Proprietor, MK Dresses, KIDS Wear Dresses, # 13-4-369/A/10, Old Subzi Mandi, Karwan Road, Hyderabad-06
.....Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No.1111 of 2022 on the file of Hon'ble VIII Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs.2,28,038.74 to your credit card ending with no.-5002 You are therefore directed to appear in person or through Advocate on **15.11.23** at 10:30 A.M. to answer the suit, failing which the suit will be decided exparte Take notice accordingly

(AS PER THE COURT ORDER)
M.V.NAGARAJ
V.V.S.ANNARAM
Counsel for Plaintiffs
H.No.1-1336/18, Chikkadapalli, Hyderabad, Cell : 9849666587

IN THE COURT OF THE Vth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.NO.522 OF 2021
IN
O.S.NO. 4515 OF 2021

Between:
A.S.Laxminaryana
......Petitioner/Plaintiff 's
AND
A.S.Ramulu
.....Respondent/Defendants

To,
1) A.Jaya Sri W/o. A.Gyaneshwar,
2)A.DivyaKanth,S/o.A.Gyaneshwar
Both are R/o.SRT/12,Sanathnagar, Hyderabad.
3) A.Eshwaramma W/o.A.S.Laxminarayana,
4) A.Suryanarayana S/o. A.R.Satyanarayana,
Aged about 58 yrs, Occ: Business, Both are R/o. SRT/730, Sanath nagar, Hyderabad.

Please take Notice that the petitioner/plaintiff herein filed Injunction suit along with IA No. 522 of 2021 against you and others., and same is posted on **16.11.2023** for your appearance in the above court at 10.30 A.M., if you fail to attend the court on that day the matter will be heard and decided against you.

(BY ORDER OF THE COURT)
P.SUNIL KUMAR
P.VINIL KUMAR
ADVOCATE.
1-6-212/3B, Om Sai Building
Near Sunnam Batti, Bus Stop
Parsigutta, Hyderabad
Cell no. 9246347520, 9246357520

IN THE COURT OF THE I ADDL. DISTRICT JUDGE AT WARANGAL
E.P.NO. 239 OF 2023
IN
ARB NO.1829 OF 2012

Between :
Shriram City Union Finance Limited...
...DHR
And
Venkata Samba Shivarao Kokonda and others ...JDR
Jdr 2) Sarveshwar Konga, S/o. Suresh, R/o. # 1-1-123/4/1/B, Shanthi nagar colony, Hanamkonda, Warangal, Occ : Head constable 2947 at DIG Office at Hyderabad.

Whereas DHR Company above E.P for recovery of Award Amount against you for relief of SALARY ATTACHMENT of you, these to give you notices that you are to appear before this court in person or by a pleader on this 23 day of November, 2023 At 10.30 A.M. To show cause why execution should not be granted.

// BY ORDER OF THE COURT //
NALLELLA SURENDER
NALLELLA SUHAS
Dt:05.11.2023 **Advocates for Dhr.**

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
O.S. : No. 809 of 2023.

BETWEEN :-
Smt. AVULA VIJAYA LAXMI & 2 others
.....plaintiffs No 1 to 3
AND
1. Tahsildar Abdullapurmet Mandal Ranga Reddy District.
2. All Concerned
.... Defendant No 1 & 2

To
All Concerned.
..... Defendant No.2

Please take notice that the above named plaintiffs Smt. Avula Vijaya Laxmi & 2 other's has filled the above said suit for Declaration of Legal Heirs and successors of Late Avula Ravindar, S/o Avula Mallaiah in respect of All that open plot bearing No. I-38, admeasuring 200 sq. yards or 167.23 Sq.No meters in Sy. No. 178 of UDAY GARDENS situated at Kawadipally village, Abdullapurmet Mandal, (Erstwhile Hayathnagar Mandal), Ranga Reddy District, Telangana State, and bounded by **NORTH**: Plot No. I-37, **SOUTH**: plot No. I-39, **EAST**: 33' wide Road **WEST**: Plot No-I-41. That the above case is posted to **24-11-2023** before the above Hon'ble Court and if anybody is having any claim over the relief claimed in the suit, they may appear on the above mentioned date, before the above mentioned court at 10:30 A.M. either in person or through counsel and in the absence of any such objection the Hon'ble court shall proceed further, as per Law.

(By order of the court)
Sd/-
M. NARSIMHA
Advocate to plaintiffs.
Cell No. 9948560246
Vanasthalipuram,
Hyderabad-500070.

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
మంగళవారం | నవంబర్ 07 2023 | www.navatelangana.com

ఓటును అమ్ముకోవద్దు

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట



డబ్బులకు, మద్యానికి, బహుమతులకు ఆశపడి తమను తాము అమ్ముకొని సరైన నాయకున్ని ఎన్నుకోకపోతే రాబోయే ఐదేండ్ల కాలం ఇబ్బందిపడడమే కాక రాష్ట్ర అభివద్ధి కుంటు పడుతుందని పాతబస్తీకి చెందిన బాక్సింగ్ కోచ్ సత్యనారాయణ కురుమ అన్నారు. రాష్ట్రంలోని పలు కూడళ్లలో ఆయన అవగాహన కల్పిస్తు న్నారు. అందులో భాగంగా సోమవారం పుల్బాగ్ చమన్ లో మార్నింగ్ వాక్‌కు వచ్చినవారికి, బ్యాడ్మింటన్ ఆటగాళ్లకు ఓటు విలువ తెలియజేశారు. ఓటును అమ్ముకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పుల్బగ్ చమన్ బ్యాడ్మింటన్ టీమ్ సభ్యులు తల్లోజు బ్రహ్మయ్య శివ, రామకష్ణ గౌడ్, శశి, భారత్ చారి, సహెల్ అర్జున్ యాదవ్, కర్ణాకర్, రాయుడు తదితరులున్నారు.

కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం

● **ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

నవతెలంగాణ-వనస్థలిపురం



సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని, రాష్ట్రంలో చేసిన అభివృద్దే మరోసారి పట్టం కడుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గణేష్ టెంపుల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన రాహిని మహిళా పొదుపు సంఘం సమాఖ్య అధ్యక్షురాలు కొలిశెట్టి మమత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన సభకు సోమవారం జయ చంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కమలా సుధీర్ రెడ్డితో పాటు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం అంచలంచెలుగా అభివద్ధి చెందిందని తెలిపారు. మరొకసారి అవకాశం ఇస్తే రాష్ట్రంలోనే ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఒక స్థానంలో నిలబెడతానని అన్నారు. మహిళలు అభివద్ధికే ఓటు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కమల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా మహిళల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో మార్చిలో డ్వాక్రా మహిళలకు పెద్ద పునాది ఉంటుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా నిలబడాలని, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. జయ చంద్రా రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మహిళలకు ఎమ్మెల్యే గతంలో కుట్టుమిషన్లు, ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. స్థానికంగా పిలిస్తే పలికే సుధీర్ రెడ్డికి ఓటు వేసి అభివృద్ధికి నాంది పలకాలన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్తా, సీనియర్ నాయకులు ఈశ్వరమ్మ యాదవ్, లగ్గొని శ్రీధర్ గౌడ్, కొలిశెట్టి సంజయ్ కుమార్, డ్వాక్రా మహిళలు వందలాదిగా పాల్గొన్నారు.

సంతోష్‌నగర్ : అభివృద్ధి చూసి ఓట్లు వేయాలని ఓటర్లకు ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అభ్యర్థించారు. సోమవారం చంపాపేట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ నందు చుట్టుపక్కల కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో పాల్గొన్నారు. పలువురు కాలనీ సభ్యులు మాట్లాడుతూ తమ మద్దతు సుధీర్ రెడ్డికి ఉంటుంది అని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేర్చినట్టు తెలిపారు.కనీసం ఏ కాలనీ ఎక్కడ ఉందో కూడా తెలియని నాయకులు అభివృద్ధి చేస్తామని ముందుకు వస్తున్నారన్నారు. నియోజకవర్గం మీద అవగాహన లేని వ్యక్తి ఏమి అభివద్ధి చేస్తాడు అని ప్రశ్నించారు. కావున నియోజకవర్గ అభివద్ధి కావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ ముద్దగోని రామ్మోహన్ గౌడ్,గజ్జల మధుసూదన్ రెడ్డి, నాయకులు నల్ల రఘుమరెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి,మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





కేఎల్ఆర్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కే పురం డివిజన్ చిత్ర లేఔట్ కాలనీ పార్క్, ఆర్కే పురం పార్క్, హరి పురి కాలనీలో కాంగ్రెస్ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, పిట్ట హరినాథ్ రెడ్డి, పున్న గణేష్ , బండి మధుసూదన్ రావు, ధనరాజ్ గౌడ్, మహేందర్, పగడాల శ్రీశైలం, కష్ణ, రాజు నాయక్, పేమ్ , భాస్కర్ , ఇస్మాయిల్,సలీం, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త ఓ యజ్ఞంలాగా పని చేయాలి

● **ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ.**

నవతెలంగాణ - చైతన్యపురి



ప్రతీ కార్యకర్త ఓ యజ్ఞంలాగా పనిచేసి మంత్రి సబితమ్మ గెలుపునకు కృషి చేయాలని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. సోమవారం ఆర్కేపురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్ శర్మ మాట్లాడుతూ ఏ కాలనీ నాయకులు ఆ కాల నీలో ప్రచారం చేసే విధంగా కార్యచరణ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ కాలనీలోని ఓటరును కలిసి వారు కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించేలా ప్రచారం నిర్వహించాలి అని అన్నారు. బూత్ కమిటీ లు ఏర్పాటు చేయలేదు అని, త్వరలో ఏర్పాటు చేస్తాం అన్నారు. కార్యకర్తలు తీసుకువచ్చిన కో ఆర్డినేషన్ కమిటీ ప్రతిపాదనను మంత్రి దృష్టికి తీసుకువెళ్తాం అన్నారు. డివిజన్‌లో బీజేపీ కార్పొరేటర్ ఆరాచాకాలు ఎక్కువ అయ్యాయి అని ఆరోపించారు. షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నెంటురి రవీందర్ రెడ్డి, రామాచారి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, శేఖర్, యాదవ రెడ్డి, శ్యామ్ గుప్త, వెంకటేష్ గౌడ్, జాహీధ్, జగన్, శ్రీరాములు, బాలు శ్రీ, శ్రీమన్నారాయణ, నియోజక వర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడ్డి అన్నారంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

నవతెలంగాణ -ఎల్‌బీనగర్



కాంగ్రెస్ ఎల్. బి నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కి గౌడ్ సోమవారం గడ్డి అన్నారం డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం అని అన్నారు. నియోజకవర్గాన్ని కరప్షన్ ఫ్రీ, కబ్జా ఫ్రీ, క.చ. రా ఫ్రీ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. వర్షాకాలంలో వరదలతో పాటు, గంజాయి, లిక్కర్, డ్రగ్స్ ఏరులై పారుతున్నాయని ఆరోపించారు. ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యం త మెజారిటీతో గెలిపించాలని జక్కిడి ప్రభాకర్ కోరారు. జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, గడ్డి అన్నారం మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బద్దుల వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు బద్దుల వేణుగోపాల్ యాదవ్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన చిత్తలూర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఎల్బీనగర్

టీడీపీ నేత, మాజీ కౌన్సిలర్ చిత్తలూరి వెంకటేశ్వర్లు, వారి అనుచరులు సోమవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సుధీర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిత్తలూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నిలబెట్టిన ఘనత సుధీర్ రెడ్డిదే అని తెలిపారు. వారు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలు, వారి ఆశయాలు నచ్చి బీఆర్ఎస్‌లో చేరినట్టు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ లింగోజిగూడా డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త మధుసాగర్, తిలక్ రావు, రాకేశ్, ఇంద్రజీ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి సమక్షంలో సోమవారం డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ గ్రామం నుంచి పలువురు మహిళలు, పురుషులు బీజేపీలో చేరారు. పార్టీ నాయకులు అంజన్ కుమార్, శంకర్,సుభద్ర ,మల్లీశ్వరి,శ్రీవాణి, పుణ్యవతి ,పుష్ప ,మాధవి ,లక్ష్మమ్మ, పారిజాత ,రాజ్యలక్ష్మి,సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వనస్థలిపురం

సిటీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం

నవతెలంగాణ - ధూల్ పేట్

ప్రభుత్వ సిటీ కళాశాల (అటానమస్)లో 2023-24 సంవత్సరానికి తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థులు నవంబర్ 7వ తేదీ ఉదయం 11గంటలకు ఇంటర్వ్యూకి హాజరు కావాలని ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక శాస్త్రం, అప్లైడ్ న్యూట్రిషన్, కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్, మేథమేటిక్స్, ఫిజిక్స్ విభాగాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు పోస్టు గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు అర్హులని, పిహెచ్ డి, యం.ఫిల్, నెట్, స్లెట్ వంటి అదనపు అర్హతలతోపాటు బోధనానుభావం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు తమ అర్హతలు ధ్రువీకరణ పత్రాలు తీసుకుని కళాశాలలో సంబంధిత శాఖాధిపతులను కలువవలసిందిగా తెలిపారు.



చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కారణాలచే పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను సీఈఐ అర్ పోర్టల్ ద్వారా వాటిని ట్రేస్ అవుట్ చేసి బాధితులకు సోమవారం చైతన్యపురి సీఐ బి. నాగార్జున, డీఐ నాగరాజు గౌడ్ అందజేశారు.

నవతెలంగాణ-చైతన్యపురి

కొనసాగుతున్న నామినేషన్లు..

(మొదటి పేజి తరువాయి)

సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి రాహుల్ గుప్తా కోడారపు రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. కంటోన్మెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్నెల జీ.వి నామినేషన్లు దాఖలు చేశారు. కాగా జూబ్లీహిల్స్, చార్మినార్ నియోజకవర్గాల నుంచి ఎవరూ నామినేషన్ వేయలేదు.



ఇక మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఏడు నామినేషన్లు దాఖలైనట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒక నామినేషన్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఒక నామినేషన్, కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మూడు, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు నామినేషన్లు సంబంధిత ఆర్వోలు స్వీకరించినట్టు పేర్కొన్నారు. మేడ్చల్ నుంచి చింతల అంకాలమ్మ భరోసా పార్టీ నుంచి, కుత్బుల్లాపూర్ నుంచి దొంతుల భిక్షపతి స్వతంత్ర అభ్యర్థిగా, కూకట్‌పల్లి నుంచి సుధాకర్ యాదవ్, చలిక పార్వతి, చలిక చంద్రశేఖర్లు స్వతంత్ర అభ్యర్థులుగా, ఉప్పల్ నుంచి నామినేషన్లు ఎ.దేవేందర్, బొజ్జ యాదగిరి స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసినట్టు తెలిపారు. మల్కాజిగిరి నుంచి ఒక్క నామినేషన్ కూడా రాలేదని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్టు కలెక్టర్ తెలిపారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- సబితమ్మను గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 1,2,3,4 వ డివిజన్ లలో సాయి బాలాజీ ఫేస్ 2 కాలనీ వాసుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డిని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పలు కాలనీల ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు తెలిపారు.కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, సంరెడ్డి వెంకటరెడ్డి తుఫాన్ రెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడ గ్రామంలో కాంగ్రెస్‌కు చెందిన ముఖ్య నాయకులు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి సాదరంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని మంత్రి పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యమని భావించి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టుగా తెలిపారు.పార్టీలో చేరిన వారిలో సంరెడ్డి సంజీవరెడ్డి, అంజన్, ఏ. మల్లారెడ్డి, ఎస్ ప్రభాకర్ రెడ్డి, అంకంగారి శ్రీధర్ గౌడ్, విజయ్, పి రాజు, ఎస్. శ్రవణ్ రెడ్డి, సాయికుమార్, క్రాంతి కుమార్, రవీందర్ రెడ్డి, శంకర్, సత్యనారాయణ, ప్రశాంత్, శశి, సంతోష్ ,సదానంద గౌడ్, కే.యాదయ్య ,ఎల్.యాదయ్య, ఎం.నరసింహ, ఎం. బుజ్జయ్య, నరేష్ పలువురు ఉన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, సమిరెడ్డి వెంకటరెడ్డి, చప్పిడి కొండల్ రెడ్డి, సంరెడ్డి శేఖర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఎం. దర్శన్ , గంటా శ్రీనివాస్, గిరిధర్ గౌడ్, ఎస్. మహేందర్ రావు, దిండు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ మంగళ్‌హట్ డివిజన్ అధ్యక్షుడిగా శంకర్ సింగ్

నవతెలంగాణ - ధూల్ పేట్

కాంగ్రెస్ మంగళ్‌హట్ డివిజన్ అధ్యక్షుడిగా కాంగ్రెస్ నాయకులు శంకర్ సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గాంధీ భవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి మన్సుర్ అలి చేతుల మీదుగా ఆయన నియమాక పత్రాన్ని తీసుకున్నారు. ఈ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సునీతా రావు గెలుపు కోసం రెయింబవళ్లు శ్రమించి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాననన్నారు. పార్టీ క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం, పార్టీ కార్యక్రమాలను ముమ్మరం చేసి అన్ని వర్గాల మద్దతులో కాంగ్రెస్ జెండాను ఎగురేయడమే తన ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. పార్టీ నాయకులు రోహిన్‌రెడ్డి, మెట్టు సాయికుమార్, శ్యాం సింగ్, రవీసింగ్‌లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.



'ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను'

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

కాంగ్రెస్‌ను ఆశీర్వదించి తనను గెలిపిస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కుంట్లూర్ రాజీవ్ గహకల్పలో స్థానిక కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మల్ రెడ్డి హాజరై ప్రసంగించారు. గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాల్టీగా ఆవిర్భవించిన పెద్ద అంబర్ పేటలో కనీస మౌలిక సదుపాయాలు లేక అభివద్ధి నోచు కోలేదన్నారు. నాడు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప, ఒక్క ఇల్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చింది లేదని ఎద్దేవా చేశారు.ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత రాజీవ్ గృహ కల్ప సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇస్తానని హామీనిచ్చారు. ఎన్నో సంవ త్సరాలుగా కుంట్లూరు మురుగు నీటి సమస్య పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నాం న్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేఖర్ మామ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్తకుర్మ శివకుమార్, సిద్ధం కృష్ణారెడ్డి, మురళీధర్ రెడ్డి, చామ కష్టారెడ్డి, కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి , పసుల రాజేందర్, కొండల్, పాలడుగు నాగార్జున పాల్గొన్నారు.

మీ బస్తీలో సమస్యలన్నీ తెలుసు : సామ రంగారెడ్డి



నవతెలంగాణ- నాగోల్

నాగోలు డివిజన్‌లోని సర్వేనెంబర్ 58 బస్తీ లోని సమస్యలన్నీ తనకు తెలుసని ఒక్కసారి మీరంతా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే సమ స్యల పరిష్కారానికి శాయ శక్తులా కృషి చేస్తానని బీజేపీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. నాగోల్ డివి జన్ సర్వేనెంబర్ 58 బస్తీలో సోమవారం కార్పొరేటర్ చింతల అరుణా,సురేందర్ యాదవ్ ఆధ్వ ర్యంలో స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో బీజేపీ అభ్యర్థి పూజలు నిర్వహించి బస్తీలోని ఇంటింటికి పాదయాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సామ మాట్లాడుతూ గతంలో ఇక్కడ తాను బస్తీ నిద్ర చేసినప్పుడు ఎన్నో సమస్యలను తెలుసుకున్నా నన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని గాని, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని గాని నియోజకవర్గ ప్రజలునమ్మట్లేదన్నారు. స్థానిక సమస్యలపై అవగాహన లేని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే రేపు మనం ఢిల్లీ చుట్టూ తిరగాల్సి వస్తుందని అందుకే ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. అవసరమైతే మీకు ఇండ్ల పట్టాలు ఇప్పించడానికి ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని, తనను ఆశీర్వదించి గెలిపిస్తే గెలిచిన మూడు నెలల్లోపు మీకు పట్టాలు ఇప్పిస్తా మన్నారు. స్థానిక కార్పొరేటర్ ముందుగా ఇచ్చిన మాట ప్రకారం ఇక్కడ గుడి నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చి నిర్మాణం చేశామని గుర్తు చేశారు. రాష్ట్ర నాయకులు సురేందర్ యాదవ్, డివిజన్ నాయకుడు బాలకృష్ణ, స్థానిక బస్తి నాయకులు సుర్వి ప్రభాకర్ గౌడ్, అనిత, గౌరీ, నాయకులు శ్యామల,డప్పు రాజు, దశరథ్ సాగర్, సంజీవరెడ్డి, పద్మా రెడ్డి, లయ చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.





లింగోజిగూడ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి అఖిల్ రెడ్డి పవన్ ముదిరాజ్ ,సంతోష్, శివ యాదవ్ , శివ గౌడ్ బీజేపీలో చేరారు. సామ రంగారెడ్డి వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికలో ప్రజలు ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు.

నవతెలంగాణ-ఎల్బీనగర్

ధర్మానాయక్ మరణం గిరిజన ఉద్యమానికి తీరని లోటు

నవతెలంగాణ - ధూల్ పేట్

గిరిజన సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరైన కామ్రేడ్ గుగులోత్ ధర్మానాయక్ అకాల మరణం గిరిజన ఉద్యమాలకు తీరనిలోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్ లు అన్నారు. సీపీఐ(ఎం), తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనారోగ్యం తో అకాల మరణం చెందిన ఆయన చిత్ర పటానికి సోమవారం పూల మాల వేసి వారు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుగులోత్ ధర్మనాయక్ ఐదు సంవత్సరాల క్రితం అనారోగ్యానికి గురయ్యారన్నారు. మధ్యలో కోలుకోలేకపోయినా అనేక గిరిజన ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. చివరిసారిగా మిర్యాల గూడలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో సైతం అనారోగ్యాన్ని లెక్కచేయకుండా పాల్గొని యువతకు స్ఫూర్తిని ఇచ్చారని గుర్తుజేశారు. సింగరేణిలో ఉద్యోగం వచ్చినప్పటికీ రాజీనామా చేసి ప్రజా జీవితంలో పాలుపంచుకోవడం కోసం జీవితాంతం పూర్తి కాలం కార్యకర్తగా నిరాడంబరంగా జీవించారన్నారు. ఎన్ని ఆటుపోటులు ఎదురైనా తట్టుకొని గిరిజనులకు స్ఫూర్తిగా నిలిచారని, గత నెల కొత్తగూడెంలో జరిగిన పోడు భూముల ఉద్యమంలో సైతం పాల్గొని గిరిజనులకు అండగా నిలిచారన్నారు. ఆదివారం అర్ధరాత్రి హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. సీపీఐ(ఎం) ఇల్లందు డివిజన్ కార్యదర్శిగా ఉంటూ ప్రజా సమస్యలతో పాటు అనేక గిరిజన ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. 1994లో మైదాన ప్రాంత గిరిజన హక్కుల కోసం ఖమ్మం జిల్లాలో గిరిజన ఉద్యమాన్ని ప్రారంభించి 1999లో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని విస్తరించడంలో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు. గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులుగా ఉంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండు పర్యాయాలు గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత నేటి వరకు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉంటూ తన తుదిశ్వాస వరకు నమ్మిన ఆశయాలకోసం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరిస్తూ గిరిజనుల హక్కుల కోసం పని చేసిన గొప్ప ఆదర్శమూర్తి అన్నారు. ఆయన నిరాడంబరత, నిబద్ధత, పట్టుదల నేటి గిరిజన యువతకు ఆదర్శమని అన్నారు. గిరిజనుల హక్కుల కోసం ఖమ్మం జిల్లా బంజారా పోరుబాటలో 550 కిలోమీటర్లు జరిగిన గిరిజన పాదయాత్రలో దళనాయకుడిగా ఉంటూ ముందుండి నడిపించారని గుర్తు చేశారు. పోడుభూములు, తండాల గ్రామపంచాయతీ, ఖమ్మం జిల్లా కేంద్రంలో మైదాన ప్రాంత ఐటీడీఏ ఏర్పాటు, గిరిజనుల నివాస ప్రాంతాలైన తండాలు, గూడాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి వంటి అంశాలపై రాజీలేని పోరాటాలను నిర్వహించారని తెలియజేశారు. అటువంటి పోరాట యోధుడికి తెలంగాణ గిరిజన సంఘం నివాళులు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నదని వారి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. మూడు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని గిరిజన సంఘం నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి రామ్ కుమార్, విటల్, కిషన్ నాయక్, కృష్ణ, మీనా, కోటయ్య, నాగేశ్వర్, శశికళ, లక్ష్మమ్మ, కళ్యాణ్, మహేష్, దుర్గి సత్తార్ తదితరులు పాల్గొన్నారు.



కథల చందమామ మాచిరాజు కామేశ్వర రావు

నవతెలంగాణ-కల్చరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో బాల సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ప్రముఖ బాలసాహితీ వేత్త మాచిరాజు కామేశ్వరరావు రాసిన జె.పి.పబ్లికేషన్స్ ప్రచురణ 'దేశసేవ' పిల్లల కథల పుస్తకావిష్కరణ సభ ఆదివారం రవీంద్రభారతి సమావేశ మందిరంలో జరిగింది. సభకు ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు'. చందమామలో 'దయ్యాల కథల' సృష్టి కర్తగా ప్రఖ్యాతులైన మాచిరాజు కామేశ్వరరావు బాలల కోసం సరళమైన భాషలో, చదివించే శైలిలో వందలాది కథలు రాశారని ఎల్లూరి శివారెడ్డి ప్రశంసించారు. 'కథల చందమామ' బిరుదు తో సత్కరించారు. సభకు అధ్యక్షత వహించిన కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ దాసరి వెంకటరమణ మాచిరాజు బాలసాహిత్యానికి చేసిన సేవలను, చందమామ పత్రికతో ఆయన రచనా ప్రయాణాన్ని వివరించారు. విశిష్ట అతిథి కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ, కెనరా బ్యాంక్ రిటైర్డ్ ఎ.జి.ఎమ్., ఎన్.వి.చారి, బాల సాహితీ రచయితలు మాచిరాజు కామేశ్వరరావు రచనా ప్రతిభ వివరించారు బాలసాహిత్య పరిషత్ కోశాధికారి పైడిమర్రి రామకృష్ణ అతిధులకు స్వాగతం పలికారు. సభకు ముందు అనిల ఆర్ట్స్ అకాడమి బాల కళాకారులు 'నృత్యభారతి' అనిల పర్యవేక్షణలో ప్రదర్శించిన బృంద నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

బీఆర్ఎస్‌ను ప్రజలే బొంద పెడతారు

- డీసీసీ మాజీ అధ్యక్షులు కేయం. ప్రతాప్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అవినీతి అరాచకాల తో పాలిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ప్రజలే బొంద పెట్టడం ఖాయమని డీసీసీ మాజీ అధ్యక్షులు కేఎం ప్రతాప్ అన్నారు. సోమవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆంధ్ర ప్రదేశ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో, (ఏపిహెచ్ బి) మాజీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది కాలనీవాసులు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనపై ప్రజలు పూర్తిగా విసుగు చెందారని చారాన పథకాలు పెట్టి పేద ప్రజల నుండి భారాన దోచుకుం టున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కాలనీ మాజీ అధ్యక్షులు ఎం. రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ జెండా పట్టుకునే నాధుడే లేని అప్పటి సమయంలో, నిస్వార్థంగా నిజాయితీగా పార్టీ పట్టిష్టత కోసం పనిచేసినా విలువల లేకపోవడంతో మనస్థాపం చెందానన్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తామని హామీ ఇచ్చారు. చేరిన వారిలో ఉపాధ్యక్షులు రాము, కృష్ణంరాజు ,దుర్గాప్రసాద్, మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్, యూత్ నాయకుడు శ్రీకాంత్ ,కాంగ్రెస్ నాయకులు భూయ్యాని శివకుమార్ ,తైలం శ్రీనివాస్ పాల్గొన్నారు.



కళా ఉత్సవ్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హిమాయత్ నగర్ జోన్ స్థాయిలో కళా ఉత్సవ్-2023 పోటీలు ప్రారంభమైనాయి. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను కళా నైపుణ్యాలను వెలికి తీసి వాటిని ప్రోత్సహించడానికి కళా ఉత్సవ్ ఒక మంచి వేదిక అని హిమాయత్‌నగర్ ఉప విద్యాశాఖ అధికారి ఎం.విజయలక్ష్మి తెలిపారు. సోమవారం మండలంలోని వివిధ ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు కాచిగూడలో నృపతుంగ పాఠశాలలో ప్రారంభమైన కళా ఉత్సవ్ పోటీలలో శాస్త్రీయ జానపద నృత్యాలను గీతాలను వాద్య సంగీతాలను ప్రదర్శించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని డిప్యూటీ ఈవో తెలి పారు. మంగళవారం చిత్రలేఖనం, బొమ్మల తయారీ వంటి పోటీలు ఉంటాయని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు నిజాముద్దీన్, లక్ష్మణ్ సింగ్‌లతో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం'



నవతెలంగాణ - హస్తినాపురం

ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ గెలిపించుకోవాలని బీఆర్ఎస్ హస్తినాపురం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నందనవనం నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డివిజన్‌లోని జనార్ధన్ రెడ్డి నగర్, భూపేష్ గుప్తా నగర్, ఆదర్శనగర్ నగర్, వాంబే కాలనీ, నందనవనం, ఇంద్రసేనారెడ్డి నగర్, దేవి నగర్‌లలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్‌లలో ఎన్నో ఏండ్లుగా ఉన్న దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరించడం జరిగిందని, మరో సారి తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే మరింతగా నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఎల్బీనగర్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదద్దడంలో సఫలీకతం అయ్యామని మిగిలిన అభివృద్ధి పను లను తాను ఎమ్మెల్యే అయ్యాక అత్యంత ప్రతష్టా త్మకంగా చేపడతామన్నారు. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో చూస్తే కాంగ్రెస్, బీజేపీ నాయకులకు నోట మాట రావడం లేదన్నారు. ఎల్.బి. నగర్ నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయల నిధులతో ఎంతో అభివద్ధి చేయడం జరిగిందని తెలిపారు. మరికొన్ని సమస్యలు ఉన్నాయి... వాటిని కూడా ప్రణాళికబద్ధంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఎల్బీనగర్ చౌరస్తాను ఫ్రీ సిగ్నల్ చౌరస్తాగా మార్చడం జరిగిందన్నారు. ఎస్.ఆర్.డి.పీ.పనుల్లో భాగంగా చాలా వరకు పనులు తుదిదశకు చేరుకోవడం జరిగింది అని తెలిపారు. దాదాపు అన్ని ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులు పూర్తి కావడం జరిగిందన్నారు. ఆలేఖ్య టవర్స్ వద్ద సెకండ్ లెవెల్ నూతన స్కై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు గతంలో ప్రారంభమయ్యాయని.. ఇట్టి పనులు పూర్తి అయ్యాక ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఉండవని తెలిపారు. రాబోయే రోజుల్లో మెట్రో రైలును

'సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కారించడంలో పూర్తిగా విఫలమైనట్టు బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. సోమవారం బీజేపీ బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్ పేట్ నుంచి నాదర్ గుల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జనాభాకు తగ్గట్టు అభివృద్ధి చేయలేదని పాలకులపై మండిపడ్డారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో మాదిరిగా బడంగ్ పేట కార్పొరేషన్‌లో ఇంటి టాక్సులు, నల్లా బిల్లులు ఉన్నాయని గుర్తు చేశారు. రాజీవ్ గృహకల్ప ఇండ్ల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి సబితారెడ్డి చేయలేదన్నారు. లక్షకుపైగా ఓటర్లు... దాదాపు 2 లక్షల జనాభా రద్దీ ఉండే బడంగ్ పేట కార్పొరేషన్‌లో పెద్దాస్పత్రి లేకపోవటం దారుణ మన్నారు.ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించటం లేదని, కాలనీల్లో డ్రయినేజీలు, రోడ్లు ఎందుకు అస్తవ్యస్థంగా ఉన్నాయని మండి పడ్డారు. నల్లాల్లో నీరు వచ్చేది తక్కువ బిల్లులు మాత్రం అడ్డగోలుగా వస్తున్నాయని విమర్శించారు. బడంగ్ పేట కార్పొ రేషన్ కార్వాన్ గన్నారెడ్డి నగర్ నుంచి వసంత విహార్ వరకు బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, సామ సంజీవరెడ్డి, నడికుడి యాదగిరి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు గౌర రమాదేవి శ్రీనివాస్, అనితాప్రభాకర్, దడిగె శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేనా, రామోజీ అమితా శ్రీశైలం చారి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని వీడుతున్న నాయకులు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పసుమాముల గ్రామానికి చెందిన బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ముసరి రాజుగౌడ్ బీజేపీకి రాజీనామా చేసి పసుమాముల మాజీ కౌన్సిలర్ గౌని భాస్కర్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధనం ప్రవీణ్ కుమార్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు నాయకులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, సంధ్యారాణి గూడెపు దేవి, బాలమణి, రాజు, అజయ్, వంశీతో పాటు సుమారుగా 25 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గౌని భాస్కర్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధనం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై అభివృద్ధిని ఆకాంక్షిస్తూ బీఆర్ ఎస్‌లో చేరడం అభినందనీయమని అన్నారు. పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం



అభివద్ధి సాధికారత బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని యువత స్వాగతిస్తూ ఆయన గెలుపు కోసం కషి చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాడి జంగయ్య నాయకులు, కాటం శ్రీనివాస్ గౌడ్ శెట్టి నవీన్ గౌడ్, కొత్తపల్లి జితేందర్ రెడ్డి, కాటం అంజన్ గౌడ్, జోర్క వెంకటరమణ, కాటం సంపత్, మోతే రాజు, బబ్బూరి అన్వేష్, వంశీ, సురేష్ , శెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు

13

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

ఆదివారం | నవంబర్ 07, 2023 | www.navatelangana.com

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల కష్టాలు తీరుతాయి...

- కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల కష్టాలు తీరుతాయని ఈస్ట్ ఆనంద్ బాగ్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ అన్నారు. సోమవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని న్యూ శ్రీనగర్ కాలనీ గోపాల్ నగర్ జోహార్ నగర్ ఏరియాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ గడపగడపకు తిరుగుతూ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఆరు పథకాలను వివరిస్తూ ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమేష్ సింగ్, సత్యమూర్తి, బి కే శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, శ్యామ్ రావు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో రాందేవ్ రావ్ ఆస్పత్రి ప్రారంభం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి రాందేవ్ రావ్ ఆసుపత్రి యాజమాన్యం తమ సేవలను మరింత విస్తృతం చేయడానికి సేవా రంగంలో మరో అడుగు ముందుకేసింది. చైతన్య మెమోరియల్ ట్రస్ట్, రాందేవ్ రావ్ ఆసుపత్రి సంయుక్తంగా కుముదిని దేవి నర్సింగ్ కళాశాలను, పాఠశాలను జె. విక్రమ్ దేవ్ రావు పాల్గొని ప్రారంభించారు. అనంతరం నర్సింగ్ కళాశాలకు అత్యంత అనుభవజ్ఞులైన డా. క్వీన్ మేరీని ప్రిన్సిపల్‌గా నియమించారు. అనంతరం హైదరాబాద్ తొలి లేడీ మేయర్ కుముదిని దేవి చిత్ర పటాన్ని జె.అపర్ణ రావ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 3 సంవత్సరాల జీఎన్ఎం కోర్స్, 4 సంవత్సరాల బీఎస్సీ నర్సింగ్ కోర్సును ప్రారంభిస్తున్నామని తెలిపారు. అనంతరం హాస్టల్ భవనాన్ని జె మీరారావ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైతన్య ట్రస్ట్ సభ్యులు, రాందేవ్ రావ్ ఆసుపత్రి ట్రస్ట్ సభ్యులు, రాందేవరావ్ ఆసుపత్రి ఎండి డా. కె. కమలాకర్, ఆసుపత్రి సీఈవో డా.యోబు, రాందేవ్ ఆసుపత్రి అడ్మిన్ మేనేజర్స్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి షాక్ ఇచ్చిన ప్రేమ్ కుమార్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీజేపీ పార్టీ నుండి జనసేన పార్టీలో చేరి బీజేపీకి షాక్ ఇచ్చిన మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ నాయకత్వం పై విశ్వాసంతో, స్థిరాస్తి వ్యాపారి, సామాజికవేత్త మమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్, సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. బీజేపీ, జనసేన పార్టీల పొత్తులో భాగంగా కూకట్‌పల్లి నియోజక వర్గం, జనసేన పార్టీకి కేటాయించడంతో కూకట్‌పల్లి జనసేన టికెట్ తనకి కేటాయించాలనే స్పష్టమైన హామీతో పార్టీలో చేరినట్టుగా తెలుస్తుంది.

బీజేపీలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల చేరికలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధి, సాయిబాబా నగర్, భగత్ సింగ్ నగర్, రాళ్ల కంచకు చెందిన యువకులు బీజేపీ సీనియర్ నాయకుడు కుమ్మరి శంకర్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది రాంరెడ్డి నగర్, అపురూప కాలనీల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎల్వి.రమణ, హరి సుమారు 50 మందితో కలిసి కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బీజేపీలో చేరగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి స్వాగతించారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని భావించి, భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. రామ్ రెడ్డి నగర్ నుండి పార్టీలో చేరిన వారిలో సింగమ్మ, బాలాజీ, పూర్ణ, మాలి, రాజు, రాజేష్, సత్తి, మనీ, పవన్, రామ్, ఠాకూర్, శివ, సాయిబాబా నగర్ నుండి భాను, ప్రకాష్ శశి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ నాయకులు మల్లేష్ గౌడ్, గుబ్బల రమణ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బీఆర్ఎస్ పార్టీ జీడిమెట్ల 132 డివిజన్ యువజన విభాగం అధ్యక్షుడు శ్రీ శ్యామ్ కిరణ్ రెడ్డి, వారి బృందం మహిళ మోర్చా అసెంబ్లీ కో-కన్వీనర్ అలివేలు ఆధ్వర్యంలో సోమవారం కుత్బుల్లాపూర్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి ఆయన బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ గెలుపు ఖాయమని, ఆయన గెలుపులో భాగస్వామ్యం అయ్యేందుకే బీజేపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. బీజేపీలో చేరిన వారిలో ప్రదీప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అర్జున్, దేవేందర్, శివ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేశ్వర్ రావ్, నల్ల జయశంకర్ గౌడ్, కృష్ణ యాదవ్, దయాకర్, వెంకటేష్ యాదవ్, మహేష్, గంజి శ్రీనివాస్, మనీష్ పాల్గొన్నారు.



శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగరవేస్తాం

- కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అరేకపూడి గాంధీని గెలిపించాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో, డివిజన్ లోని వెంకటేశ్వర నగర్ 33,34,35 బ్లాక్ లో ప్రచారంలో భాగంగా, వెంకటేశ్వర నగర్ 34 బ్లాక్ లోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బొట్టు పెట్టి కర పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించాలని, అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెకపూడి గాంధీని ఆశీర్వదిస్తే శేరిలింగంపల్లి నియోజకవర్గంను రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని అన్నారు. ముచ్చటగా మూడోసారి గాంధీని అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ మాధవరం రంగారావు, అధ్యక్షులు సంజీవరెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, నాయినేని చంద్రకాంత్ రావు, ఉద్యమకారులు గౌరవ డివిజన్ సీనియర్ నాయకులు, బస్తీ కమిటీ మెంబర్స్, బూత్ కమిటీ మెంబర్స్, కాలనీ అసోసియేషన్ కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి అధికారం బీఆర్ఎస్‌దే

- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,యువకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో, పలువురికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ, బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీకి శ్రీ రామ రక్ష అని, ఈ రోజు యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆదరిస్తూ ఆశీర్వాదిస్తున్నారని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సైతం తమ వెంట రావడం పార్టీకి శుభసూచకం అని అన్నారు. శేరిలింగంపల్లిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయిందనీ ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్ , గుడ్ల శ్రీనివాస్, బోయ కిషన్, ప్రదీప్ రెడ్డి, యాదగిరి, దాతి రమేష్, లక్కన్ సింగ్ పాల్గొన్నారు.

బండి రమేష్‌ను గెలిపించాలి..



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అధిక మెజారిటీతో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్‌ను గెలిపించి సోనియామ్మకు గిఫ్ట్‌గా ఇవ్వాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ మల్లు రవిలు కోరారు. సోమవారం ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్ లో కూకట్‌పల్లి కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ అధ్యక్షతన, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు... మన కష్టాలను అలోచించి మనకు పెద్దపీఠం వేసి ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందించాలని గొప్ప దృఢ సంకల్పంతో మనపై నమ్మకంతో ప్రకటించారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి కాలేశ్వరం ప్రాజెక్ట్ రెండిటికీ పునాదులు సరిగా లేవన్నారు. కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో మన కాంగ్రెస్ ప్రభుత్వమే మీయొక్క మద్దతును చూస్తే వారి గుండెల్లో రైలు పరుగేతున్నాయన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ ఇచ్చి నన్ను మీ మధ్యలోకీ పంపించినందుకు ముందుగా సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియచేశారు. టీపీసీసీ ప్రతినిధి సత్యం శ్రీరంగం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కేవలం కొన్ని కుటుంబాలకు మాత్రమే పరిమితమై ఉందన్నారు. బండి రమేష్‌ని గెలిపించుకుని ఈ కబ్జారాయుళ్ల భారి నుండి మన కూకట్ పల్లి ని కాపాడుకుందామన్నారు. ముసాపేట్ డివిజన్ నుండి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నజీర్ 200 వందల మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వారు పార్టీ కండువాలను కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో వివిధ డివిజన్ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు పేరుతో దగా చేస్తున్న బీఆర్ఎస్



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్ర ప్రాంతంలో ఎంతోకాలంగా, ఎన్నో రూపాల్లో ఎన్నో పోరాటాలు, ఆ ఉద్యమాలన్నీ అగ్రకులాల నాయకత్వంలో జరిగాయని, ఎన్ని ఉద్యమాలు జరిగిన 10 శాతం లేని వారి చేతిలోనే రాజ్యం, రాజ్యాధికార సంపద చెక్కుచెదరకుండా నిలుస్తోందన్నారు. 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల్ని రాజ్యాధికారం వైపు పోకుండా పక్కా ప్రణాళికలతో అణిచివేస్తున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి సండ్ర సునీల్ కుమార్ అన్నారు. సోమవారం కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో ఆయన సమావేశంలో ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఫలించకుండా ఉండటానికి కారణం మోసపూరిత కుట్రలు చేసి, ఓటు హక్కుని దోచుకుంటున్నారని అన్నారు. స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా దళితులకు రాజ్యాధికారం సాధించుకోలేకపోయామన్నారు. దళితులకు రాజ్యాధికారం ధర్మ సమాజ్ పార్టీని అధికారంలోకి రావాలని, కూకట్‌పల్లి నియోజకవర్గంలో టార్చ్ లైట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. శ్రీకాంత్, నరేష్, విజయ్, క్రాంతి, ప్రవీణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | నవంబర్ 07, 2023 | www.navatelangana.com

కుత్బుల్లాపూర్‌లో నమోదైన తొలి నామినేషన్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌కు ఎట్టకేలకు బోణి కొట్టింది. నామినేషన్లు ఘట్టం పరమమైన మొదటి , రెండవ రోజు కుత్బుల్లాపూర్‌లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాని విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో మూడవ రోజైన సోమవారం అల్లూరి సీతారామరాజు నగర్, సూరారం కాలనీ 130 డివిజన్‌కు చెందిన స్వతంత్ర అభ్యర్థి దొంతుల బిక్షపతి కుత్బుల్లాపూర్ రిటర్నింగ్ కార్యాలయంలో తొలి నామినేషన్‌ను దాఖలు చేశారు.

కార్మికుల శ్రేయస్సును కోరుకునే ప్రభుత్వం బీఆర్ఎస్



● ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కార్మికుల శ్రేయస్సును కోరుకునే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. సోమవారం సాయంత్రం జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కే.జగన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయాన్ని ఆకాంక్షిస్తూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి టైల్స్ కార్మికుల సంఘం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సు కోరుకుంటూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్నామన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో ముచ్చటగా మూడవసారి ఏర్పడనున్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమానికి మరిన్ని సంస్కరణలు చేపడుతామని తెలిపారు. తాను, కార్పొరేటర్ కె. జగన్‌లు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కార్మిక సంఘం అధ్యక్షులు పి.రవి, ప్రధాన కార్యదర్శి జి. యాదయ్య, ఉపాధ్యక్షులు జి. వెంకన్న, కోశాధికారి ఏ. బాలరాజు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గెలుపే లక్ష్యంగా ప్రచారంలో మేయర్



నవతెలంగాణ-దుండిగల్

బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి కార్పొరేటర్ సురేష్ రెడ్డి ,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్ నాయకులతో కలిసి 12వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2, గాయత్రి గార్డెన్స్, బాలాజీ హిల్స్, వంటి పలు ప్రాంతాలలో సోమవారం ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, కేపీ వివేకానంద్ గెలుపునకు కృషి చేయలన్నారు. పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ముచ్చటగా మూడో సారి మన ఎమ్మెల్యేని గెలిపించుకోవాలని,ఈనెల 30న జరిగే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును కారు గుర్తు పై వేయాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సబిత జలంధర్రెడ్డి, రాము, యుగంధర్, రమేష్, కార్తిక్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అండ గులాబీ జెండా : కార్పొరేటర్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా గులాబీ జెండా అండగ ఉంటుందని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు, యువకులు ఆయన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. సోమవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా జగద్గిరి నగర్ ప్రాంతంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పర్యటించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌ను కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత పది సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. డివిజన్ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా తాను కృషి చేస్తున్నానని భవిష్యత్తులో కూడా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు సుదగాని మల్లేష్ గౌడ్, బొగ్గుల సురేష్ ముదిరాజ్, నాయకులు సన్నీ భాయ్, కె.వి. రాజు, శంకర్ గౌడ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

పువ్వాడ అపర్ణ జన్మదినం సందర్భంగా డెలివరీ కిట్లు ప్రధానం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బాచుపల్లి పరిధిలో గల మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్లో గర్భిణీ స్త్రీలకు మమతా మెటర్నిటీ కిట్లను ఉచితంగా ప్రధానం చేశారు. సోమవారం మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పువ్వాడ నాయన్ రాజ్ లైన్ ఆయన సతీమణి మమత ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పువ్వాడ అపర్ణ జన్మదినోత్సవ కార్యక్రమం డాక్టర్లు, సిబ్బందితో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పువ్వాడ నయన్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రసూతి అయిన మహిళలకు చిన్నారుల కోసం మెటర్నిటీ కిట్లు అందజేయడం జరుగుతుందని ఇది ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమం చేయడం నాన్న పువ్వాడ అజయ్ ఎంతో హర్షం వ్యక్తం చేశారు. తమ వంతు సహాయ కార్యక్రమంలో కేసీఆర్ కిట్టు లాగే ఈ ఆసుపత్రి ద్వారా ఇకపై మహిళలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే మీడియా పాత్రికయులకు ఉచిత హెల్త్ చెకప్, వైద్యం అందచేయాలని కోరారు. వెంటనే స్పందించిన డాక్టర్ పువ్వాడ నయన్ రాజ్ మీడియా మిత్రులకు ఇకపై వారికి ఆరోగ్య రిత్యా చెకప్ లతోపాటుతో వైద్యం అందజేస్తున్నట్లు ఆ దిశగా వైద్య అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అపర్ణ తో వైద్య సిబ్బంది భారీ కేక్ ను కట్ చేయించి బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ ప్రణీత్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ నవీన్ అన్ని డిపార్ట్మెంట్ల డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

"బీఆర్ఎస్‌ను గెలిపిస్తే అందరికీ అండా



● కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీఆర్ఎస్ గెలిపిస్తే అన్ని వర్గాల వారికి అండగా ఉంటుందని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆమె అల్వాల్ డివిజన్ పరిధిలోని హరిజన బస్తీలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కారు గుర్తుకే ఓటేయాలని ఆమె ఓటరు మహాశ యులను కోరారు. అనంతరం ఆమె మాట్లాడు తూ.. ఈ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదన్నారు. రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తే అల్వాల్ డివిజన్‌లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, జార్జ్, హరి, డోలి సుధీర్, కన్నాగౌడ్, శేఖర్ గౌడ్, నవీన్, నిర్మలరెడ్డి, నిర్మల, కృష్ణవేణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శం

● మర్రి మమతా రెడ్డి

నవతెలంగాణ- నేరేడ్‌మెట్

అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా మారిందని బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రిరాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతా రెడ్డి అన్నారు. సోమ వారం ఆమె నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి తో కలిసి యాప్రాల్ భగత్ సింగ్ నగర్‌లో ఇంటింటికీ వెల్లి మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తుకి ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గడప గడపకు వెళ్ళాయని తెలిపారు. అందుకే ప్రజలు మళ్లీ సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు 'కారు' గుర్తుకే ఓటేయాలని ఉత్సాహం చూపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ని బహదూర్ పల్లి, ఇందిరమ్మ కాలనీ గౌసే పాక్ దర్గాను సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సందర్శించారు.
నవతెలంగాణ-దుండిగల్



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
మంగళవారం | నవంబర్ 07, 2023 | www.navatelangana.com

ఎన్నిక కోడ్ అతిక్రమిస్తే చట్ట రీత్యా చర్యలు: శామీర్‌పేట ఇన్స్‌స్పెక్టర్



నవతెలంగాణ-శామీర్‌పేట

ఎన్నికల కోడ్ అతిక్రమిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని శామీర్‌పేట ఇన్స్‌స్పెక్టర్ నిరంజన్‌రెడ్డి ఫామ్ హౌస్ నిర్వాహకులను హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కోడ్ అమలులో ఉన్న సందర్భంగా సైబరాబాద్ పరిధిలోని మేడ్చల్ జోన్ ఎస్ఓటి పోలీసులు ఆదివారం రాత్రి శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ఫామ్ హౌస్‌లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో ఎటువంటి అనుమానస్పద కార్యకలాపాలు గుర్తించబడలేదు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఫార్మ్ హౌస్ లలో ఎన్నికల కోడ్ కి విరుద్ధంగా ఏవైనా కార్యకలాపాలు చేసినచో అట్టి ఫార్మ్ హౌస్ నడుపు వ్యక్తులపై, నిర్వాహకులపై చట్ట రీత్యా తగు చర్య తీసుకుంటామన్నారు.

ఐదేండ్ల పాపకు అత్యంత తీవ్రమైన సమస్య

- శస్త్రచికిత్స చేసి ప్లీహం తీసేసిన ఎస్ఎల్‌జీ వైద్యులు
- కాలేయం చుట్టూ ఉన్న కొల్లేటరల్స్ తొలగింపు
- సంక్లిష్టమైన శస్త్రచికిత్సతో పాపకు ప్రాణదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

పంజాబ్‌కు చెందిన ఐదేండ్ల పాపకు అత్యంత తీవ్రమైన అనారోగ్యం వచ్చింది. హిమోగ్లోబిన్ స్థాయి తరచూ పడిపోతుండటం, పదే పదే రక్తం ఎక్కించాల్సి రావడం, ప్లేట్‌లెట్లు 20-30 వేలు మాత్రమే ఉండటం, దానివల్ల తరచూ చిన్న చిన్న దెబ్బలకు కూడా రక్తస్రావం కావడం, తెల్ల రక్తకణాల సంఖ్య తగ్గిపోవడంతో ఇన్ఫెక్షన్లు సోకడం.. ఇలాంటి తీవ్రమైన సమస్యలు తలెత్తాయి. అంతకుముందు చాలా పెద్ద పెద్ద ఆస్పత్రుల్లో చూపించినా, పాప వయసు దృష్ట్యా శస్త్రచికిత్స చేస్తే ఎలా ఉంటుందోనని ఎవరూ ముందుకు రాలేదు. పాప తండ్రి ఉద్యోగరీత్యా బదిలీపై హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత ఇక్కడ కూడా పలు ఆస్పత్రులకు తిప్పినా ఎవరూ ధైర్యం చేయలేదు. చివరకు ఎస్ఎల్‌జీ ఆస్పత్రికి తీసుకురాగా, ఇక్కడ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ పవన్ కుమార్ పాపకు ఒక సంక్లిష్టమైన శస్త్రచికిత్సతో ప్రాణదానం చేశారు. ప్రతి పదివేల మందిలో ఐదుగురికి మాత్రమే వచ్చే అత్యంత అరుదైన ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆయన తెలిపారు.

"ఈ పాపకు కాలేయానికి రక్తం సరఫరా చేసే ప్రధాన రక్తనాళం.. పోర్టల్ వెయిన్ బ్లాక్ అయింది. దాన్ని వైద్య పరిభాషలో ఎక్స్‌ట్రా హెపాటిక్ పోర్టల్ వెయిన్ అబ్‌స్ట్రక్షన్ అని చెబుతాం. ఈ రక్తనాళానికి చుట్టూ చిన్న చిన్న శాఖలు (కొల్లేటరల్స్) ఏర్పడ్డాయి. వాటినుంచి రక్తం బయటకు రావడంతో కడుపులో బుగ్గలు ఏర్పడ్డాయి. దానికితోడు ప్లీహం బాగా పెద్దగా పెరిగిపోయింది. ప్లీహం ప్రధాన విధి రక్తంలోని వివిధ కణాల స్థాయి సరిగా ఉండేలా చూసుకోవడం. కానీ ఈ కేసులో ప్లీహం బాగా పెరిగిపోవడంతో రక్తంలో పలు సమస్యలు రావడంతో పాటు.. కొద్దిసేపు ఆడుకున్నా త్వరగా అలసిపోయేది. వయస్సుకు తగ్గట్టు బరువు పెరగకుండా, ఎప్పుడూ డల్‌గా ఉండేది. నిజానికి ఇదంతా పుట్టుకతోనే వచ్చిన సమస్య. కొందరు పెద్దల్లో కూడా ఈ సమస్య వస్తుంది. పుట్టినప్పుడు బాగానే ఉన్నా, తర్వాత వివిధ కారణాల వల్ల 30 ఏండ్ల లాంటి పెద్ద వయసులో ఇలాంటి సమస్యలు ఏర్పడతాయి. ఇవి ఎక్కువగా ఉత్తర భారతదేశంలో వస్తుంటాయి. ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో ఆమెకు పలు రకాల వైద్య పరీక్షలు చేసిన తర్వాత ముందుగా ప్లీహాన్ని పూర్తిగా తొలగించడానికి స్ప్లెనెక్టమీ అనే శస్త్రచికిత్స చేశాం. ముందుగా కాలేయానికి రక్తం సరఫరా చేసే ప్రధాన రక్తనాళానికి చుట్టూ ఏర్పడిన కొల్లేటరల్ రక్తనాళాలను డిస్ కనెక్ట్ చేశాం. దానివల్ల ఇక అంతర్గతంగా రక్తస్రావం అనేది ఉండదు. తర్వాత ప్లీహాన్ని పూర్తిగా తొలగించాం. నిజానికి ప్లీహం చాలా ముఖ్యమైనది. దానివల్లే రక్తంలోని వివిధ కణాల సంఖ్య సరిగా, సమతుల్యంగా ఉంటుంది. కానీ ఇక్కడ ఈ కేసులో ప్లీహంలో చిన్న ముక్క మిగిలిపోయినా అది మళ్లీ పెరిగి పెద్దయిపోయి సమస్యలకు కారణం అవుతుంది. అందువల్ల మొత్తం ప్లీహాన్ని తొలగించాల్సి వచ్చింది. అయితే, దీనివల్ల ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండేందుకు ముందుగానే టీకాలు ఇచ్చాం. ప్రతి ఐదేండ్లకోసారి టీకాల బూస్టర్ డోస్ తీసుకోవాలి. ప్లీహాన్ని పూర్తిగా తీసేయడం వల్ల భవిష్యత్తులో ఏవైనా ఇన్ఫెక్షన్లు వస్తే ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుంది. అందువల్ల ఈ శస్త్రచికిత్స చేయించుకున్నవాళ్లు ఎవరైనా జీవితాంతం అత్యంత జాగ్రత్తగా ఉండాలి. ఏమాత్రం జ్వరం వచ్చినా వెంటనే వైద్యుల వద్ద చూపించుకోవాలి తప్ప నిర్లక్ష్యం చేయకూడదు" అని డాక్టర్ పవన్ కుమార్ వివరించారు.

ఘనంగా 'దీపావళి మిలాన్' వేడుకలు



నవతెలంగాణ-శామీర్‌పేట

భారతదేశంలో అతిపెద్ద రీజనల్ ఈవెంట్ అసోసియేషన్ తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ), తెలంగాణ ఈవెంట్ ఫెసిలిటేటర్స్ అసోసియేషన్ (టీఈఎఫ్‌ఏ) ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపల్ కేంద్రంలోని అలంకృత రిసార్ట్‌లో కలశ ఫైన్ జ్యువెల్స్ సహకారంతో 'దీపావళి మిలన్' నిర్వహించారు. ఈ ఈవెంట్ కు అలంకృత రిసార్ట్‌తో పాటు అసోసియేట్ స్పాన్సర్‌లుగా సెలెబ్రానో ఈవెంట్స్, ది హామ్లెట్ లగ్జరీ రిసార్ట్ వ్యవహరించాయి. అసోసియేషన్ నుంచి అనేక ఫ్యామిలీలు ఈ ఈవెంట్ కు విచ్చేశాయి. ఈ సందర్భంగా తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు మాట్లాడుతూ స్నేహం, బంధుత్వం, వ్యాపార సంబంధాలను పెంపొందించడానికి వార్షిక దీపావళి మిలన్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వినోద కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ దీపావళి మిలాన్లో భాగంగా అనేక బహుమతులను సభ్యులకు అందజేశారు. అర కేజీ వెండి వెడ్డింగ్ ప్లానింగ్ కంపెనీ పింక్ పగ్డి స్పాన్సర్ చేసింది. ఈ వెండిని పవన్ గెలుచుకున్నారు. ప్రీమియం వెడ్డింగ్ డిజైన్ కంపెనీ రాజా స్పాన్సర్ చేసిన ఓవెన్‌లు, మిక్సర్ గ్రైండర్లు, కాఫీ మేకర్‌లు, రైస్ కుక్కర్లు సభ్యులు గెలుచుకున్నారు. హాలీడేజెడ్.కామ్ ఉచిత విమాన టిక్కెట్లను స్పాన్సర్ చేసింది. వీటిని బంపర్ తంబోలా విజేతలకు గోవాలో బస ఏర్పాటు చేయనుంది. పట్టణంలోని ప్రముఖ క్యాటరింగ్ కంపెనీలలో ఒకటైన వీ క్యాటరింగ్ బఫేను ఏర్పాటు చేసింది. ఇక్కడ వివిధ రైడ్‌లు, గేమ్‌లతో కూడిన ప్రత్యేక పిల్లల జోన్ కూడా ఏర్పాటు చేశారు. టీసీఈఐ సభ్యులు స్పాన్సర్ చేసిన రిటర్న్ గిఫ్ట్‌లు అతిథులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఈఎఫ్‌ఏ జాయింట్ సెక్రటరీ కన్వీనర్ అజ్మత్ అలీ, టీసీఈఐ జనరల్ సెక్రటరీ రవి బురా, టీఈఎఫ్‌ఏ అధ్యక్షుడు మనోజ్ ఇనాని, కార్యదర్శి సందీప్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంసీపల్లి మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నవీన్ చారి ఎన్నిక



నవతెలంగాణ-శామీర్‌పేట

ముడుచింతలపల్లి మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని కొల్తూరు గ్రామానికి చెందిన కె.నవీన్ చారి ఎన్నికయ్యారు. సోమవారం మేడ్చల్ కన్సిటెన్సీ ప్రెసిడెంట్ కొత్త శశాంత్‌గౌడ్‌తో కలిసి యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ రుకువర్ధన్‌రెడ్డి నియామక పత్రాన్ని నవీన్‌చారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంసీపల్లి మండల ఒబీసీ సెల్ ప్రెసిడెంట్ కొరిపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో మల్లారెడ్డి గెలుపు ఖాయం

నవతెలంగాణ-ఘట్కేసర్

చామకూర మల్లారెడ్డి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఔషపూర్ గ్రామంలో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రతి ఒక్కరినీ ఆకర్షితులను చేసిందన్నారు. అందుకు నిజాయితీగా ప్రతి ఒక్కంరూ బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని ఎమ్మెల్యేగా చామకూర మల్లారెడ్డిని అత్యధిక మెజార్టతో గెలిపించేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లసాని ఐలయ్య, మాజీ సర్పంచ్ పెద్దోళ్ల రమష్, వార్డు



సభ్యులు బుడిగ శ్రీనివాస్, వీరేశం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-శామీర్‌పేట

తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు దేవరయాంజాల్ రెవెన్యూ పరిధిలోని ప్రకృతి వెన్యూలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, నర్సింగరావు, ఆనంద్ రావు, రాజ్యలక్ష్మి, శ్రీలత, ప్రసన్న పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ..వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఘట్కేసర్

కారు, బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్ పరిధి అన్నోజిగూడలో సోమవారం రాత్రి చోటుచేసుకున్నది. పోచారం ఐటీసీ ఇన్స్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి అన్నోజిగూడ డీ మార్ట్ సమీపంలో యాదాద్రి జిల్లా బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన దావత్ భాను (33) జీడిమెట్లలోని మేధా కంపెనీలో పని చేస్తున్నాడు. సోమవారం సాయంత్రం విధులు ముగించుకుని అన్నోజిగూడలోని డీ మార్ట్‌కు వెళ్లి తన బైక్ (ఏపీ11 ఏఈ 8345)పై రాంగ్ రూట్లో వెళ్తుండగా ఎదురుగా వచ్చిన కారు (ఏపీ28 డీఎక్స్ 9015) ఢీకొట్టింది. దీంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | నవంబర్ 07 2023 | www.navatelangana.com

బీఎస్పీలో చేరిక



నవతెలంగాణ బేగంపేట్

అక్షిత ఫౌండేషన్ చైర్మెన్, సామాజిక కార్యకర్త సన్నీ రాపాకతో పాటు పలువురు తెలంగాణ బీఎస్పీ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్ వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

సంక్షేమ అభివృద్ధి కోసం ఓటెయ్యండి

ఎమ్మెల్యే అభ్యర్థి దానం

నవతెలంగాణ-బంజారా హిల్స్

సంక్షేమ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖైరతాబాద్ నియోజిక వర్గం వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని నంది నగర్, ఇంబ్రహీం నగర్, నూర్‌నగర్, గురుబ్రమ్మనగర్‌లో సోమవారం పాదయాత్రతో ప్రచారం చేశారు. ఈ



కార్యక్రమంలో కార్పొరేటర్ మన్నే కవిత రెడ్డి డివిజన్ అధ్యక్షులు రాములు చౌహాన్, మాజీ కార్పొరేటర్ భారతి నాయక్, బాబానాయక్ ముఖ్య నాయకులు కార్యకర్తలు, మహి ళలు పాల్గొన్నారు. అనంతరం ఆయన ఖైరతాబాద్ డివిజన్ పరిధిలో ముఖ్య నాయకులతో సమావేశమై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీ దామోదర్ గుప్తా, మహేందర్, ప్రసన్న రమూర్తి, మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కజకిస్తాన్ గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఘనంగా కజకిస్తాన్ గణతంత్ర వేడుకలనూ పురస్కరించుకొని కజకిస్తాన్ కౌన్సులర్ బాధ్యతలనూ తెలంగాణ, ఏపీతో పాటు ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లో బాధ్యత లను విస్తరిస్తున్నట్లు కజకిస్తాన్ కౌన్సులర్ రాయభారి హెచ్‌ఈ నూర్లాన్ ఝుల్గాసబయేవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం కజకిస్తాన్ గణతంత్ర దినోత్సవాన్ని బంజారాహిల్స్‌లో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కౌన్సులర్‌గా ఉన్న డాక్టర్ నవాబ్ మీర్‌నాసిర్ అలీఖాన్‌కు ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘఢ్ బాధ్యతలు అప్పగించామని, హైద రాబాద్‌లోని కజకిస్థాన్ కాన్సులేట్ కౌన్సులర్‌కు ఈ రాష్ట్రాలను చేర్చడం వల్ల భారత్ – కజకిస్తాన దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక, సాంస్కృతిక, మానవతా సంబంధాలు విస్తరణకు తోడ్పడనున్నాయని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ మాట్లాడుతూ భారత దేశంలోని ఐదు ప్రగతిశీల రాష్ట్రాలలో రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్‌కు ప్రాతినిధ్యం వహించే బాధ్యత రావడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఇది రెండు దేశాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధా లను మెరుగుపరచడానికి మార్గం సుగమం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ కౌన్సిల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్, యూఏఈ కాన్సుల్ జనరల్ ఆరెఫ్ అలీ ముహమ్మద్, టర్కిష్ కౌన్సుల్ జనరల్ ఓర్హాన్ యల్మాన్, బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్ గారెత్ విన్ ఓవెన్, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, పెట్టుబడి ప్రమోషన్, ఎక్స్‌టర్నల్ ఎంగేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్, కామర్స్ డాక్టర్ ఈ విష్ణు వర్ధన్ రెడ్డి, టాస్క్ (టీఏఎస్కే) సీఈవో శ్రీకాంత్ సిన్హా, డబ్ల్యూటీసీ వై.వం ప్రసాద్‌రెడ్డి, ఏఐజీ సంతోష్ కుమార్ సాహూ, తదితరులు పాల్గొన్నారు.

బిజీబిజీగా కజకిస్తాన్ రాయబారి

హైదరాబాద్‌లో తన రెండు రోజుల పర్యటనలో భాగంగా హెచ్‌ఈ నూర్లాన్ బిజీబిజీగా గడిపారు. రాష్ట్ర గృహ జైళ్ల, అగ్నిమాపక సేవల శాఖ మంత్రి ఎం మహమూద్ అలీతో చర్చలు జరి పారు. హైదరాబాద్, అస్తానా మధ్య ఉన్న బలమైన సంబంధాలను, సిస్టర్ సిటీ సంబంధాల సామర్థ్యాన్ని పెంపొందించడానికి నిర్ణయించారు. హైదరాబాద్ నుంచి కజకిస్తాన్‌కు నేరుగా విమానాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కజకిస్తాన్‌ను సందర్శిం చాల్సిందిగా మహమూద్ అలీకి ఆహ్వానం పలికారు. హెచ్‌ఈ నూర్లాన్ నేతృత్వంలోని కౌన్సిల్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్, అనుపమ్ కపూర్, యెర్లాన్ షాఖయ్ టీహబ్‌ని సందర్శించారు. అనంతరం కజకిస్తాన్ – టీ హబ్ మధ్య సహకారంపై చర్చించారు.

ఏ.వీ. సావిత్రి పేరిట లలిత గీతగాన పోటీలు

నవతెలంగాణ-కల్చరల్

గత ఇరవై నాలుగు వత్సరాలుగా ప్రముఖ సాంస్కతిక సంస్థ నవ్య నాటక సమితి ఏ.వీ.సావిత్రి పేరిట లలిత గీత గాన పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయ కుమార్, కన్వీనర్ సత్యవాణి తెలిపారు. ఈ పోటీలలో సీనియర్స్ గా 17 ఏళ్ల నుంచి 23ఏళ్ల మధ్య సబ్ జూనియర్స్ గా 16 ఏళ్ల నుంచి 13 ఏళ్ల మధ్య, జూనియర్స్ గా 2 ఏళ్ల నుంచి 12 ఏళ్ల మధ్యగా విభజించారు. వీరు తెలుగు లేదా హిందీలో లలిత గీతాలు మాత్రమే పాడవలసి వుంటుంది.సినీ గీతాలకు అనుమతి లేదు. విజేతలకు నగదు బహు మతులు ప్రశంస పత్రంతో పాటు జ్ఞాపిక ప్రదానం చేస్తారు.ఆసక్తి కల వారు వై.ఎం.సీ.ఏ. నారాయణ గూడ లోని సంస్థ కార్యాలయంలో లేదా చిక్కడపల్లి లోని నవ్య నాటక సమితి కార్యాలయం నుంచి ధరకాస్తు పొంది పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 16వ తేదీ లోగా అందజేయాలన్నారు. వివరాలను 9515413349 లేదా 9441063911 ద్వారా తెలుసుకోవచ్చున్నారు. ఈ పోటీలు ఇటీవల మరణించిన ప్రముఖ లలిత సంగీత దర్శకుడు చిత్తరంజన్ స్మారకంగా జరుపుతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.



ఖైరతాబాద్ నియోజకవర్గం వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని సర్కిల్ 18 లో సోమవారం బంజారా హిల్స్ రోడ్ నెంబర్3లో అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని కోర్టు అనుమతితో జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారాలు కూల్చివేశారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్

నేలపై నక్షత్రాలు వినూత్న నత్య ప్రదర్శన

నవతెలంగాణ-కల్చరల్

ఎన్నో ఏండ్ల చరిత్ర కల బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వినూత్న నత్య ప్రదర్శన ఈ నెల 14 నిర్వహిస్తున్నట్లు సంస్థ స్థాపకుడు విక్కీ మాస్టర్ పత్రికా విలేకరులకు తెలిపారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై 14 ఉదయం 9 ఘంటల నుంచి రాత్రి 10 వరకు పన్నెండు గంటల పైగా వంద మంది నత్య కళాకారులు విభిన్న రీతుల నత్యాలను ప్రదర్శిస్తారు. నాటి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైజాగ్ కు చెందిన మిస్సెస్ క్లాసికల్ విన్నర్ ఆఫ్ ఇండియా రాజ రాజేశ్వరి,విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్ పాల్గొనగా జాతీయ స్థాయి కళాకారులు కావ్య, శ్రీనివాస్ నత్య గురువులు పద్మా స్రవంతి,విశ్వ ప్రభ పాల్గొంటారు మోజెస్ బందం చే సినీ గీత విభావరి వుంటుందన్నారు.

ముస్లిం, మైనార్టీల బతుకు వ్యథలే స్కైబాబ కవిత్వం

నవతెలంగాణ-ఓయూ

ముస్లిం, మైనార్టీల బతుకు వ్యదలే స్కైబాబ కవిత్వమని ప్రముఖ విమర్శకులు జి. లక్ష్మి నరసయ్య అన్నారు. సున్నితమైన విషయా లను అంతే సున్నితంగా వ్యక్తం చేయడంలో స్కైబాబ కలం ప్రత్యేకతను సంతరించుకున్నదన్నారు. ఆర్ట్స్ కళాశాల వేదికగా ఓయూ తెలుగు శాఖ, హర్యాలి ముస్లిం రచయితల వేదిక సంయుక్తంగా, తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొ.సి.కాశీం అధ్య క్షతన స్కైబాబ రాసిన "దిలేర్" కవితా సంపుటి పరిచయ సభను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ విమర్శకులు, పరిశోధకులు డా.సుంకిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కవిత్వోద్యమాల పుట్టుకకు కారణం ఆధునిక జీవన ఆలోచన విధానమని అన్నారు.



ముస్లిం మైనార్టీ వాదాన్ని కొందరి తర్వాత బలంగా మోస్తూ ప్రస్తుత సమా జానికి సృజనాత్మక దిక్కరంగా నిలు స్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు ప్రొ. సాగి కమ లాకర శర్మ, ప్రొ. సూర్యదనుజయ్, డా.రఘు, డా.విజయ లక్ష్మి, వనపట్ల సుబ్బయ్య, తెలుగు శాఖ పరిశోధకులు, పీజీ విద్యార్థులు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

దళిత బంధు పథకం బీఆర్ఎస్ బంధువైంది

ఎమ్మెల్యే అభ్యర్థి విజయరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

దళితబంధు బీఆర్ఎస్‌బంధు పథకమైందని ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయరెడ్డి ఆరోపించారు. సోమవారం జూబ్లీ హిల్స్ డివిజన్ పరిధిలోని వినాయకనగర్,ఫి లింనగర్ జూబ్లీహిల్స్‌లో పలువురు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఐలయ్య, నాగరాజు, రమేష్ వెంకట్ రెడ్డితో పాటు ఇతరులు కాంగ్రెస్ పార్టీ విజయ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఇస్త్రిరి చేస్తూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు అవగాహన కల్పిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను



ప్రజలకు తెలియజేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దళిత బంధుపథకాన్ని బీఆర్ఎస్ బంధులాగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఇచ్చుకున్నారని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని పేద దళితుల అసైన్డ్ భూములను ప్రభుత్వం లాక్కు ంటున్నది ఆరోపించారు. పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందనీ ఆమె తెలిపారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొ రేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు కార్యక ర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | నవంబర్ 07, 2023 | www.navatelangana.com

'బీసీలను దగా చేసిన బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలి'

- తెలంగాణ రాష్ట్ర తొలగించబడిన 27 కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలోని బీసీల హక్కులను కాలరాసి దగా చేసిన దగుల్బాజీ పార్టీ బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలని తెలంగాణ రాష్ట్ర తొలగించబడిన 27 కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. అన్ని రకాలుగా తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమితి నేతలతో కలిసి ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తన కొడుకు, కూతురు, అల్లుళ్లను బతికించడానికి దుర్మార్గ మైన అవినీతి పాలన కొనసాగిస్తూ 50 శాతం జనాభా ఉన్న బీసీలను రాజకీయంగా, విద్య ఉపాధి, ఉద్యోగ, సామాజిక పరంగా అణిచి వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత తరతరాలుగా తెలంగాణాలో నివసిస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన అత్యంత వెనుకబడిన 27 బీసీ కులాలను సీఎం కేసీఆర్ వివక్షపూరితంగా తెలంగాణ బీసీ కుల జాబితా నుండి తొలగించి అన్యాయం చేశారని ఆరోపించారు. తొలగించిన 27 బీసీ కులాల ప్రజలు గత 10 సంవత్సరాల నుండి విద్య, ఉపాధి, ఉద్యోగ పరంగా తీవ్రంగా నష్ట పోయారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలైన బీసీలను ఓసీలుగా మర్చివారి రాజకీయ, సామాజిక, ఆర్థిక ప్రయోజ నాలను దెబ్బతీసే ప్రయత్నం కేసీఆర్ ప్రభుత్వం చేస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో తొలగించిన 27 బీసీ కులాల గణనీయమైన, కేంద్రీకృత జనాభా ఉందని, 33 జిల్లాలో గెలుపోటములను ప్రభావితం చేసే సత్తా తొలగించిన 27 బీసీ కులాలకు ఉందన్నారు. బీసీ జాబితా నుండి 27 బీసీ కులాలను తొలగించి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన బీఆర్ఎస్‌ను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి తీరుతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సమితి ప్రధాన కార్యదర్శి పి.వి.వి.సత్యనారాయణ, ఉపాధ్య క్షులు ఏంఆర్ కె.రెడ్డి, చొల్లంగి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి చిత్తూరు వేణు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.వెంకటేశ్వర్ రావు, మురళీధర్, టి.శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

'మసాలా కారం, మసాలా మిక్స్'ను లాంచ్ చేసిన ఐటీసీ ఆశీర్వాద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రాంతాలలో సుగంధ ద్రవ్యాల విభాగంలో ప్రముఖ బ్రాండ్‌లలో ఒకటైన ఆశీర్వాద్ స్పైసెస్, తన తాజా సమర్పణగా, ఆశీర్వాద్ మసాలా కారం అంది స్తుంది. ప్రతీ వంటగదిలో రుచి, సౌలభ్యాలను పునర్నిర్వచించే విధంగా బహు ఉపయోగాల మసాలా మిక్స్‌ను పరిచయం చేస్తోంది. వారసత్వం, ఆధునికత మధ్య అంతరాన్ని తగ్గించే సంప్రదాయ సుగంధ ద్రవ్యాల యొక్క అసాధారణమైన కలయికగా ఈ సమున్నతమైన ఆంధ్రా మసాలా మిక్స్ రూపొం దింది. మసాలా కారం ఇంట్లో తయారు చేసిన ఆహారం యొక్క రుచిని కాపాడుతూనే, భోజనం రుచిని పెంచుతుందని పీయూష్ మిశ్రా, బిజినెస్ హెడ్, స్పైసెస్, ఐటీసీ లిమిటెడ్ వారు అన్నారు. ఆంధ్రా వంటల వారసత్వం, తెలుగువారి గృహాలలో 'కూర కారం' సృష్టించే కాలాతీత సంప్రదాయం నుండి స్ఫూర్తిదిదుతూ, ఐటీసీ ఆశీర్వాద్ స్పైసెస్ నేటి వంటశా లల డిమాండ్‌లకు అనుగుణంగా మసాలా కారంకి కొత్త శోభను అందిస్తున్నాయి."ఆశీర్వాద్ స్పైసెస్‌లో, పాకశాస్త్ర వారసత్వాన్ని సంరక్షించడం రుచులకు మించి విస్తరిం చిన అంశమని మేము గుర్తించాము. 'ఆశీర్వాద్ మసాలా కారం' అందించే ఆహ్లాదకరమైన రుచిని ఆస్వాదించిన ప్రతి సారీ, కేవలం మసాలా మిక్స్ కంటే ఎక్కువ అనుభూతిని పొం దగల రని, ఈ ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని రిటైల్ అవుట్ లెట్‌లలో ఇ-కామర్స్ సైట్‌లలో అనుకూలమైన ప్యాక్ పరిమా ణాలు 50గ్రా., 200గ్రాములలో అందుబాటులో ఉండ గా, వీటి ధర వరుసగా రూ. 37.5, రూ. 150గా నిర్ణయించారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



నవ తెలంగాణ - ముషీరాబాద్

మాజీ కాంగ్రెస్ నాయకుడు దివంగత ఎస్‌బి.మోహన్ రెడ్డి తనయుడు ఎస్‌బి.వాసుదేవ రెడ్డితో ముషీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్ సోమవారం అడిక్‌మెట్ గణేష్‌నగర్‌లో భేటీ అయ్యారు. సిఎం కెసిఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీలో చేరాలని వాసుదేవరెడ్డిని ఎమ్మెల్యే గోపాల్ కోరారు. ఈ సందర్భగా విలేకరులతో ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల వారు తమ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నార న్నారు. నియోజకవర్గంలో పెద్ద కుటుంబంగా పేరు ఉన్న ఎస్‌బి.మోహన్ రెడ్డి తనయుడు వాసుదేవరెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి వస్తే తమ పార్టీకి బలం చేకూరుతుందన్నారు. ఎస్‌బి.వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్తున్నారని, త్వరలో మంత్రి కెటిఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట రామిరెడ్డి, రమేష్, అస్లం, నరేందర్ రెడ్డి, సురేందర్, పరకాల రజినీకాంత్ గౌడ్, రవి యాదవ్, ముచ్చకుర్తి ప్రభాకర్, గొర్ల నాగులు యాదవ్, బొట్టు శ్రీనివాస్, గోపి, హరీష్, నగేష్, అహ్మద్, శంకర్, రింకు తదితరులు పాల్గొన్నారు.

'బీసీ బిల్లుకు మద్దతిచ్చే పార్టీలకే బీసీల మద్దతు'



- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చే పార్టీలకే బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. అన్నీ రాజకీయ పార్టీలు బీసీలకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో 14 బీసీ సంఘాల సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీజేపీ బీసీ సీఎం ప్రకటించడం గర్వ కారణమన్నారు. మిగతా రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీలను గుర్తించకపోవడం శోచనీయమన్నారు. సమర్థులైన బీసీ నాయకులు ఉన్నప్పటికీ వారికి టికెట్లు కేటాయించకుండా అన్యాయం చేశారన్నారు. బీఆర్ఎస్ కేవలం 23 సీట్లు కేటాయించి అన్యాయం చేసిందన్నారు. బీసీలు గగ్గోలు పెడుతుంటే ఇంకోక అడుగు ముందుకేసి కాంగ్రెస్ 20 సీట్లు కేటాయించి అన్యాయం చేయడంలో పోటీ పడిందని విమర్శించారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలందరూ ఐక్యమై ఈ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన సూచించారు. నిజంగా బీజేపీకి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని కోరారు. బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, ఏటా రెండు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, బీసీ యువజన సంఘం కన్వీనర్ టి.రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పగిడాల సుధాకర్, నాయకులు నందగోపాల్, దీపిక, జ్యోతి, శ్రీనివాస్, గోపి బోయ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి బిల్డర్ ప్రవీణ్ రాజీనామా



నవ తెలంగాణ.అంబర్‌పేట:

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబర్‌పేట నియోజకవర్గం ఇంచార్జీ బిల్డర్ ప్రవీణ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం, పదవులకు రాజీనామా చేశారు. ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై పార్టీకి రాజీనామా చేసినట్లు సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. 30 ఏళ్లుగా టీడీపీలో అంకితభావంతో పనిచేశానని ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని విభేదిస్తూ పార్టీ వీడాల ని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తన రాజీనా మా లేఖను పార్టీ అధినేత చంద్రబాబు, ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు పంపినట్లు తెలిపారు. జంటనగరాలతో పాటు అంబర్‌పేట నియోజకవర్గంలో టీడీపీ అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. తనతో పాటు టిడిపిలో పలు స్థాయి లలో ఉన్న తన అనుచరులు భాస్కర్, అనిల్ కుమార్, సుబాష్, బబ్లు రాజ్ కుమార్, రాఘవేంద్ర, రజనీకాంత్, శివకుమార్, నారాయణ, సతీష్, భానుప్రసాద్, సత్య నారాయణ, జగదీష్ సాయి. గణేష్ క్రాంతి, శివానంద్ తదితరులు కూడా టీడీపీకి రాజీనామా చేస్తున్నారని తెలిపారు. తన అనుచరులతో చర్చించి ఏ పార్టీలో చేరేది త్వరలో నిర్ణయించుకుంటామని తెలిపారు.

'కుటుంబ, నియంత పాలన సాగిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాలు'

- జై భారత్ నేషనల్ పార్టీ జాతీయ అధ్యక్షులు గొరకపూడి చిన్నయ్య దొర



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తుంటే, ఏపీ సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నియంత పాలన కొనసాగిస్తున్నారని, దీంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని జై భారత్ నేషనల్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ కౌన్సిలర్స్ ఛాంబర్స్ మాజీ ఛైర్మన్ గొరకపూడి చిన్నయ్య దొర ఆరోపించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలోని ప్రజలు వీరికి చరమగీతం పాడకపోతే భవిష్యత్తులో దుర్భరమైన జీవితాన్ని గడపాల్సి వస్తుందని హెచ్చరిం చారు. బీజేపీ పార్టీ బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. గతంలో సీఎం కేసీఆర్ దళితుడిని సీఎంగా చేస్తానని ప్రగల్భాలు పలికి పది సంవత్సరాలు తానే ముఖ్యమంత్రిగా కొనసాగారని, అంతే కాకుండా కుటుంబ పాలన సాగించారని ఆరోపిం చారు. కేసీఆర్‌కు రాజకీయ బిక్ష పెట్టిన టీడీపీ నేత చంద్రబాబు అరెస్టుపై ఖండించక పోవడం దుర్మార్గ మని, చంద్రబాబుకు మద్దతుగా నిరసనలు తెలంగాణ లో చేయవద్దని, పొరుగు రాష్ట్రాలలో చేసు కోవాలని రాష్ట్ర మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ పెట్టి ఇతర రాష్ట్రాలకు కేసీఆర్ ఎందుకు పంపుతున్నారని ప్రశ్నిం చారు. బీజేపీ, జనసేన పార్టీ మధ్య కుదిరిన సీట్ల ఒప్ప దాన్ని స్వాగతిస్తున్నామని, చంద్రబాబు అరెస్టు వెనుక బీజేపీ హస్తం ఉందని వస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పై ఎంపీ విజయసాయిరెడ్డి నీచమైన వ్యాఖ్యలు చేయడం దుర్మార్గ మన్నారు.చంద్రబాబుపై పది కేసులు పెడతామని పలువురు మంత్రులు ప్రకటించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.

గుర్తు తెలియని వృద్ధుడు మృతి

నవతెలంగాణ-ముషీరాబాద్



గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన దోమలగుడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కవాడిగూడ డివిజన్‌లోని ఫుల్ బాగ్ కమ్యూనిటీ హాల్ వద్ద ఫుట్ పాత్ పై గుర్తు తెలియని యాచకుడు మృతి చెంది ఉన్నారు. స్థానికులు గమనించి దోమలగూడ పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతుడి వివరాల కోసం దర్యాప్తు చేపట్టారు.



నవతెలంగాణ-అంబర్‌పేట:

గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌ని హైదరాబాద్ వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజేపీ సీనియర్ నాయకులు తాడెం జైకుమార్